

ANDHRA PATRIKA
Regd. H/VJ NO. 49
ఉదయం
+++

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

విజయవాడ శనివారం 6-2-88 సంపుటం : 74 సంచిక : 306 పుటలు : 8 వెల : 90 పైసలు

మీ అభిమాన తారల కనువిందయిన చిత్రాలకు
నవచలనచిత్ర వారపత్రిక
సినిమా రంజని
చూస్తున్నారా ?

విరక్తితో ఓతల్లి ఘాతుకం

నేలం, ఫిబ్రవరి5 జీవితం మీద విరక్తి చెందిన 25 సంవత్సరాల మహిళ తన ముగ్గురుపిల్లలను బావిలో పడవేసి తాను ఆత్మహత్య చేసుకునేందుకు విఫలయత్నం చేసింది ఈ దుర్ఘటన ఇక్కడికి 80కి మీ. దూరంలోని వగణపట్టి అన్న గ్రామంలో జరిగింది

పిల్లలను నూతిలో పడవేసిన తరువాత, ఒక చెట్టుకి కట్టిన తాడుతో తిరిపోసుకుందామని ఆమె యత్నించింది కాని తన మెడకి కట్టుకున్న తాడు తెగిపోవడంతో ఆమె క్రింద పడిపోయింది తరువాత ఆమెను ఆసుపత్రిలో చేర్చారు.

రామమూర్తి అనే ఆతనికి రెండవ భార్య అయిన బోడి అమ్మాళ్ అనే ఆమె తన భర్త తనను సరిగా చూడడంవలన, అతని మొదటి భార్యతో అతి ప్రేమ చేయడం కారణంగా ఆమె ఈ పనికి పాల్పడింది. ముగ్గురు పిల్లల మృతదేహాలను నూతినుంచి తీయవలసి వచ్చింది

70మంది పిల్లలతండ్రి

ఇస్లామాబాద్, ఫిబ్రవరి 5 ఈ వ్యక్తి వయస్సు 70 సంవత్సరాలు. అయితే ఆయన తన 70 మంది పిల్లలతో కలుసుకుని తన పుట్టిన రోజు పండుగ జరుపుకుంటున్నాడు. ఇస్లామాబాద్ నగరానికి 80 కి.మీ. దూరంలో ఉన్న ఒక గ్రామంలో ఈ పండుగ జరిగింది. ఆయన పిల్లలు, మనవళ్లు, మనవరాళ్లు, ముని మనవళ్లు, ముని మనవరాళ్లు అందరూ ఈ పండుగకు హాజరయ్యారు. ఆయన పిల్లలు ఆయన ఇద్దరు భార్యలు

భూ సేకరణ ప్రకటన

కా.న. నెం. యల్/963/86 తేది 7-1-1988

భూసేకరణ చట్టము 6 క్రింద చిత్తూరు జిల్లా కలెక్టరు ఈ విధముగా తెలియజేయుచున్నారు.

దిగువ కనపరచిన యు 2 నెం 12 (కొద్దిపేరాలో) గల భూములు కలికిరి మండలం, పత్తేగడ గ్రామములోని నగరిపల్లె గ్రామ బలహీన వర్గముల వారికి యిండ్ల స్థలముల పట్టాలు మంజూరు చేయుటకు తగియున్నవి. మరియు అదే చట్టము సెక్షన్ 3.7 ల క్రింద మండల రెవిన్యూ అధికారి కలికిరి వారిని నియామకం చేయడం జరిగింది. వారు సదరు చట్టముక్రింద కలెక్టరు విధులను నిర్వహిస్తూ అధికారము చేపట్టవలసినదిగా చిత్తూరుజిల్లా కలెక్టరు వుత్తర్వులు యిచ్చినారు. మరియు చట్టములోని సెక్షన్ 9 (1) ప్రకారము ఈ నోటీసు ప్రకటింపబడిన 15 రోజులతరువాత సదరు భూమిని స్వాధీనపరచుకోవచ్చునని చిత్తూరుజిల్లాకలెక్టరుఆదేశిస్తున్నారు. సదరుభూమికి సంబంధించిన ప్లాను మండల రెవిన్యూ అధికారి కలికిరివారి కార్యాలయములో యున్నది. ఆఫీసుపనేళలలో ఎవరైనా తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : చిత్తూరు మండలము : కలికిరి గ్రామము : పత్తేగడ

భూమి వివరణ పల్లపుభూమి లేక మెట్టభూమి ఇనాం లేక పోరంబోకు సర్వేనెంబరు లేక సైహుద్ నెం.	పట్టా నెంబరు పట్టాదారుని పేరు/ అనుభవదారుని పేరు	నేకరించవలసిన విస్తీర్ణము ఆర నెం.
(1)	(2)	(3)
సర్కారు పుంజ		
స నెం 52/3 (భాగము)	ఆర్. నాగిరెడ్డి/ ఆర్. అనినారాయణరెడ్డి	0-50
స నెం. 52/4 (భాగము)	ఆర్. రామిరెడ్డి/ ఆర్. మల్లిరెడ్డి	0-11
స నెం 54 (పూర్తిగా)	గొల్లపల్లి చిన్నాగిరెడ్డి/ పెనుదాటు వీరభద్రయ్య	1-51
	మొత్తం :	2-12

(సం) సి. విశ్వనాథ్,
కలెక్టరు (సాం.సం.శాఖ), చిత్తూరు.

శా స Ro No 11-31/CTR/Advt.I/C1/87/dt.30-1-1988.
Ref Lr No N/491/86, dt. 16-1-88 of the Collector, (SW), Chittoor.

భూ సేకరణ ప్రకటన

కా.న. నెం. యన్/713/86, తేది: 11-1-1988

భూసేకరణ చట్టము 6 క్రింద చిత్తూరుజిల్లా కలెక్టరు ఈ విధముగా తెలియజేయుచున్నారు.

దిగువ కనపరచిన యు 1 నెం 60 (కొద్దిపేరాలో) గల భూములు మొలకలచెరువు మండలం, కాంవపల్లి మజరా పెద్దపల్లి గ్రామములోని బలహీన వర్గాల వారికి యిండ్ల స్థలముల పట్టాలు మంజూరు చేయుటకు తగియున్నవి. మరియు అదేచట్టము సెక్షన్ 3.7 ల క్రింద మండల రెవిన్యూ అధికారి మొలకలచెరువు వారిని నియామకం చేయడం జరిగింది. వారు సదరుచట్టము క్రింద కలెక్టరు విధులను నిర్వహిస్తూ అధికారము చేపట్టవలసినదిగా చిత్తూరు జిల్లా కలెక్టరు వుత్తర్వులు యిచ్చినారు. మరియు చట్టములోని సెక్షన్9(1) ప్రకారము ఈ నోటీసు ప్రకటింపబడిన 15 రోజులతర్వాత సదరు భూమిని స్వాధీనపరచుకోవచ్చునని చిత్తూరు జిల్లా కలెక్టరు ఆదేశిస్తున్నారు. సదరు భూమికి సంబంధించిన ప్లాను మండల రెవిన్యూ అధికారి మొలకలచెరువు వారి కార్యాలయములో యున్నది ఆఫీసు పనివేళలలో ఎవరైనా తనిఖీ చేసుకొనవచ్చును

షెడ్యూలు

జిల్లా: చిత్తూరు మండలము మొలకలచెరువు గ్రామము కాల్వపల్లి

భూమి వివరణ పల్లపు భూమి లేక మెట్టభూమి ఇనాం లేక పోరంబోకు సర్వేనెంబరు లేక సైహుద్ నెం.	పట్టా నెంబరు పట్టాదారుని పేరు/ అనుభవదారుని పేరు	నేకరించవలసిన విస్తీర్ణము ఆర నెం.
(1)	(2)	(3)
సర్కారు పుంజ		
463/2	కె రామన్న చిన్న సిద్దప్ప ఓబుల్ప గంగిరెడ్డి సుబ్బన్న పాపన్న సిద్దప్ప ఆర్ మల్లమ్మ యం ఓబుల్ప/	1-52
494/2	కె పెద్ద అదిరెడ్డి యం పెద్ద ఓబుల్రెడ్డి కె నంజప్ప పాపమ్మ నంజమ్మ పి వెంకటమ్మ సిద్దారెడ్డి కె చౌడప్ప/ కె చిన్నవెంకటరెడ్డి కె చౌడరెడ్డి	0-09
	మొత్తం	1 60

(సం) సి విశ్వనాథ్,
కలెక్టర్ (సాం సం శాఖ), చిత్తూరు

శా స Ro No 11-31/CTR/Advt I/Cl/87/ dt 30 1 1988
Ref Lr No N/491/86 dt 16 1 88 of the Collector, (SW), Chittoor,

గురువారం హైదరాబాద్ నిజాం కాలేజి మైదానంలో జరిగిన సీనయ్య సేన ప్రతినిధుల మహా సభలో ఎనంగ్రెస్సెస్ శ్రీ న్ శ్రీనివాసులురెడ్డి

ఎన్. టి. ఆర్.కు బూటా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5 : కేంద్ర ప్రభుత్వ నిబ్బందిని, ఆస్తుల కొనుగోలు లో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవటం పట్ల విచార విగ్రాంతి కలిగిందని, హోమ్‌మంత్రి శ్రీ బూటాసింగ్ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు పంపిన సందేశంలో పేర్కొన్నాడు.

"రమన్" సీరియల్ టి.వి.లో ప్రసారం చేస్తున్నందుకు నిరసనగా టి. తె. పి. ప్రదర్శకులు, హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రంపై దాడిచేయటం, అక్కడ జరిగిన సంఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నామన్నాడు.

ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన ముఖ్యమంత్రిని కోరాడు

ఎన్.టి.ఆర్‌కు ప్రజలే రాజకీయ ఉరిశిక్ష వెయ్యాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 5 : ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు దోషిఅని హైకోర్టు దర్మాసనం తీర్పు ఇచ్చిందని, ఎన్. టి. ఆర్, స్టే పిటిషన్ సుప్రీంకోర్టు తిరస్కరించిందని, హైకోర్టు తీర్పు అమలులోఉన్న దృష్ట్యా ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు న్యాయవ్యవస్థపైన, ప్రజాస్వామ్యంపైన నమ్మకం వుంటే ఈరోజు రాత్రికే రాజీనామా చేయాలని మాజీ మంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి డిమాండ్ చేశాడు.

హైకోర్టు దర్మాసనం చెప్పిన తీర్పును అమలు జరపడానికి రాజకీయ ఉరిశిక్ష ప్రజలు విధించాలని ఆయన అన్నారు.

నిజాం కళాశాల ఆవరణలో గురువారంనాడు సాయంత్రం సీనయ్యసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో శ్రీ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ మాయంపడిన ప్రాణం చింకరోవున్నట్లుఎన్. టి. ఆర్. గుట్టు నా గుప్పిట్లో వున్నదని అన్నాడు.

శ్రీ ఎన్.టి.ఆర్‌కు జుడ్డి సిగ్గు ఉంటే న్యాయస్థానాలపై నమ్మకం అంటూ మిగిలిఉంటే ప్రజలు వ్యక్తంచేస్తున్న అభిప్రాయానికి అనుగుణంగా రాజీనామా చేసి పదవినుంచి తప్పుకోవాలని ఆయన డిమాండ్ చేశాడు.

ఎన్.టి.ఆర్. అవినీతికి సంబంధించి 111 అరోపణలతోరాష్ట్రపతికి, ప్రధాన మంత్రికి విజ్ఞాపన పత్రాలన్ని సమర్పించానని, అయితే కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఊరుకొని చూస్తున్నదో తెలియడంలేదని అన్నాడు. సామాన్య ప్రజలు అవినీతికి పాల్పడితే కోర్టులో శిక్షవేసి జైలుకుపంపుతారు. శ్రీ ఎన్.టి.ఆర్.ను ప్రాసిక్యూట్‌చేసి భర్తీపీఠంపెట్టే దార్యత కేంద్రంపై ఉన్నదని శ్రీ శ్రీనివాసులు రెడ్డి అన్నాడు.

శ్రీ ఎన్. టి. ఆర్. అవినీతి అరోపణలపై కమిషన్ అఫ్ ఎంక్వయిరీ చట్టం క్రింద విచారణచేయమని ప్రధానిని అడిగానని, కేంద్ర ప్రభుత్వం ఎందుకు భయపడుతున్నదో తెలియడం లేదని ప్రస్తుతం ప్రజాభిప్రాయం ఎన్. టి. ఆర్. కు అనుకూలంగా లేదని శ్రీ శ్రీనివాసులురెడ్డి అన్నాడు.

విదేశీ ఏజన్సీలతో లాలూచీపడి, ప్రధాన మంత్రి గారాలని విదేశాలకు శ్రీ ఎన్.టి. రామారావు వెళ్ళారని ఆయన అరోపించి ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ స్థానంలో రెండు నిముషాలైనా కూర్చోవాలనే అభిప్రాయం శ్రీ ఎన్.టి.ఆర్.కు వున్నదని, అందువల్ల భారతదేశాన్ని అమ్మి వేసే మనస్తత్వంకల వ్యక్తి దేశద్రోహి శ్రీ ఎన్.టి.ఆర్. అని శ్రీ శ్రీనివాసులురెడ్డి అన్నాడు.

తెలుగుదేశంపార్టీని పాలించేది ఎన్. టి.ఆర్.. చంద్రబాబునాయుడే తప్ప ఇతరులు కారని ఆయన అన్నాడు.

ఈ అవినీతిపరుడు కోట్ల రూపాయలు దోస్తున్నాడని 500 కోట్ల రూపాయలు కుటుంబ సభ్యులు సంపాదించారని దీనిపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశాడు.

శ్రీ ఎన్. టి. ఆర్, రాజీనామాచేస్తే శాసనసభ రెండుగాచీలి పోతుందని, శ్రీ చంద్రబాబుపైపు తిరిగి ఎమ్. ఎల్. ఎలు ఎంతోకాలం ఉండరని ఆ తరువాత శ్రీ ఎన్.టి.ఆర్. మద్రాసుకి, అల్లుళ్ళు బెంగుళూరుకు వెళ్ళిపోతారని శ్రీ శ్రీనివాసులురెడ్డి అన్నాడు.

ఒక్క రూపాయి కాను తిన్నట్లు శ్రీ ఎన్. టి. ఆర్. రుజువు చేస్తే నేను ఎం. ఎల్. ఎ. పదవికి రాజీనామా చేసి వెళ్ళిపోతాను అని ఆయన అన్నారు.

కోర్టులను విమర్శిస్తూ న్యాయమూర్తులం గూర్చి శ్రీ ఎన్. టి. ఆర్. వ్యాఖ్యానించడం శోచనీయమని శ్రీ ఎన్. టి. ఆర్. కు న్యాయ స్థానాలంటే ఏమిటో తెలియదు. శాసనసభ వ్యవహారాలంటే ఏమిటో తెలియదు, నా ప్రజలు నాప్రజలు అంటాడు ప్రజలంటే ఎవరు? ఇక్కడ సమావేశమైనవాళ్ళంతా ప్రజలు కారా? వీరంతా ఎన్.టి.ఆర్. రాజీనామా చేయమని కోరుతున్నారు అని శ్రీ శ్రీనివాసులురెడ్డి అన్నాడు.

శ్రీ ఎన్.టి.ఆర్. ముస్లిం మతానికి వ్యతిరేకి, బ్రాహ్మణ ద్వేషి, శ్రీ వెంకటేశ్వరస్వామి బంగారాన్ని దొంగిలించాడు అమ్ముకొని స్వామి ద్రోహం చేశాడని శ్రీ శ్రీనివాసులురెడ్డి అరోపించాడు

జాతీయ ప్రతిపక్షాలు సుప్రీం కోర్టు తీర్పు వచ్చేముందే ఎన్. టి ఆర్ పట్ల తమఅభిప్రాయాన్ని మార్చుకోక పోతే తమ ప్రతిష్టను కోల్పోతాయని ఆయన అన్నాడు.

సి. పి. ఎమ్. పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ. ఎమ్. ఎస్. నంబూద్రిపాద్ రాజకీయ మేధావి అని భావించాను క్రమశిక్షణగల జాతీయ పార్టీగా సి.పి.ఎమ్ ఉండి రాజీవ్ వ్యతిరేకత పల్లదుర్మార్గుడైన ప్రజాస్వామ్యాన్ని బూని చేస్తున్న శ్రీ ఎన్.టి.ఆర్.కు మద్దతు ఇవ్వడం కేవలం 4 ఎం.ఎల్.ఎ సీట్ల కోసం ప్రాకులాటపడటం శోచనీయమని ఆయన అన్నాడు. శ్రీ నంబూద్రిపాద్ కోర్టులను వ్యాఖ్యానించడం అనుచితమని ఆయన అన్నాడు.

గండిపేటలో శ్రీ ఎన్. టి. ఆర్ అవినీతి పైళ్ళు కాగితాలను తగుమాడు చేసే వ్యక్తిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రావణ్‌కుమార్ వ్యవహరిస్తున్నారని అందుకే ఆయన ఎదవి కోల్పాల్సి వొడిగిందారని ఆయనఅంటూ శ్రీ శ్రావణ్‌కుమార్ ఎన్. టి. ఆర్. తొత్తు, కార్మికద్వేషి, ఎన్. టి. ఓ.ల సంఘాన్ని రెండుగా చీల్చినవ్యక్తి అని శ్రీ శ్రీనివాసులురెడ్డి అన్నాడు.

ఎన్. టి. ఆర్. అవినీతి పాలనకు వ్యతిరేకంగా పోరాటంసాగిస్తానని ఆయన పునరుద్ఘాటించాడు.

జయలక్ష్మి హత్య : నిందితులకు బెయిలు తిరస్కృతి

విజయవాడ, ఫిబ్రవరి 5 : విజయవాడ సూర్యారావుపేటలో క్రిందటి నెల 16వ తేదీన జరిగిన జయలక్ష్మి అనే ఇద్దరుపిల్లల తల్లి హత్య సందర్భంగా 4వనెంబరు పోలీసువారు ఆ అమ్మాయి మామను, అత్తను, భర్తను, పెదమామను అరెస్టుచేసారు.

ఈ కేసులో ప్రధానముద్దాయిఅయిన జయలక్ష్మి మామ మాజేటి గంగరాజు మినహా అత్త తిదువత్తమ్మ, భర్త వెంకటేశ్వరావు పెదమామ రామచంద్రరావులను డా మీ ను పై న వి డు దల చేయవలసిందిగా కోరుతూ దాఖలు చేసిన జామీనువిజ్ఞప్తిని తిరస్కరిస్తూ రెండవ అదనపు సెషన్సు జడ్జి శ్రీ ఏ. మస్తాన్ ఖాన్ ఉత్తరువు చేసారు.

సీనయ్య సేన ధ్వజమెత్తిన సీనయ్య ఘర్షణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 5 : రాష్ట్రములో శ్రీ ఎన్.టి.ఆర్. అవినీతిపాలనపై పోరాటం జరపమని, మాజీ రెవెన్యూ మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు వేలాది మంది సీనయ్యసేన కార్యకర్తలు చారిత్రాత్మకమైన దార్మినార్ నుంచి నిజాం కాలేజీ దాకా ఊరేగింపు జరిపారు.

ఈ ఊరేగింపు కోసం ప్రత్యేకంగా రూపొందించిన"ధర్మసంగ్రామరథం"పై శ్రీ శ్రీనివాసులురెడ్డి, శ్రీ రాజగోపాల్ రెడ్డి ప్రభృతులు అశీనులై ప్రజలను ముకుళిత హస్తాలతో నమస్కరిస్తూ ఊరేగారు.

ఈ రేగింపు ప్రారంభమవటానికి ముందు శ్రీ శ్రీనివాసులురెడ్డి చార్మినార్ ప్రాంగణంలోని భాగ్యలక్ష్మీ దేవాలయంలో,మామసీతులలో సాంప్రదాయ రీతిలో పూజలు జరిపారు. అనంతరం

చేశారని ఆయన ఈ ప్రకటనలో అరోపించాడు.

ఈ కాల్పుల సంఘటనపై న్యాయ విచారణ జరిపించాలని, దాడులైన పోలీసులను సస్పెండ్ చేయాలని ఆయన ఈ ప్రకటనలో డిమాండ్ చేశాడు.

రంగారెడ్డి జిల్లా వి. కె. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. సుధాకర శర్మ ఒక ప్రకటనలో పోలీసుల కాల్పులను తీవ్రంగా ఖండించాడు.

"రమన్" టి.వి. సీరియల్‌ను కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలుపు చేయాలని ఆయన కోరాడు.

ఎ. పి. వి. ఎ. రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ దబ్బుల్ కూడా ఈ ప్రకటనలో పోలీసుల కాల్పులను ఖండించాడు.

కార్యకర్తల, ప్రజల అభివాదాలను స్వీకరిస్తూ ఆ రథాన్ని ఎక్కాడు.

ఆయన ఆ రథాన్ని ఎక్కగానే అభిమానులంతా "ఎన్.టి.ఆర్ డౌన్‌డౌన్, కాబోయే ముఖ్యమంత్రి మా సీనయ్య" "ఎన్.టి.ఆర్ సినిమాల్లో హీరో, రాజకీయాలలో జీరో", "సన్యాసి రాజ్యం పోవాలి, సీనయ్య రాజ్యం రావాలి" అనే నినాదాలు చేశారు.

కొడవలి, కాగడా గుర్తులతో అలంకరించబడిన ఈ రథంపై"కదిలింది ధర్మరథం, రద్దరిల్లింది కుటుంబపాలన"అని, "దొంగపాలనమునుగుర్లో అల్లుళ్ళపాలన" అని, "దొంగసన్యాసి పాలన మనకొద్దు" అని రాయబడివుంది.

దారి పొడుగునా సీనయ్యసేన కార్యకర్తలు జాతనందా కాజూస్తూ ఎన్. టి. ఆర్, పట్ల వ్యతిరేక నినాదాలు శ్రీనివాసులురెడ్డికి జయజయ ధ్వనులు చేస్తూ నినదించాడు.

తమిళనాడు గవర్నర్‌గా అలెక్సాండర్ నియామకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5 : బ్రిటన్‌లో భారతదేశ రాయబారిగా ఉన్న డాక్టర్ పి. పి. అలెక్సాండర్‌నుతమిళనాడుగవర్నర్‌గా నియమించినట్లు రాష్ట్రపతి భవనంనుంచి ఒక ప్రకటన వెలువడింది.

శ్రీ ఎస్. ఎల్. ఖురానా స్థానంలో డాక్టర్ అలెక్సాండర్ నియమితులయాడు. ఆయన పదవీబాధ్యతలుస్వీకరించినప్పటి నుంచి నియామకంఅమలులోకివస్తుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

తమిళనాడు గవర్నుడ సంబోధార్హుడుగా డాక్టర్ ఎస్.ఎస్.నిడు, శ్రీ ఎ.పద్మనాభన్ నేడు పదవీ బాధ్యతలు స్వీకరించారు.

అసెంబ్లీ ప్రోరోగ్

హైదరాబాద్, ఫిబ్రవరి 5 : 8రోజుల సమావేశానంతరం రాష్ట్ర శాసనసభను గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి ప్రోరోగ్ చేశారు.

ప్రత్యేక శిబిరం

కర్నూలు, ఫిబ్రవరి 5 : పోలియో నిర్మూలనను ఎదుర్కొనడానికి విద్యార్థులందరికి మూడురోజుల ప్రత్యేక శిబిరం నిర్వహించబడింది. డి బి ని రిల్లీలోని అఖిలభారత వైద్య విజ్ఞాన సంస్థకు చెందిన డి. మహేం నిర్వహించారు.

నక్సలైట్ హతం

హైదరాబాద్, ఫిబ్రవరి 5 : అదిలాబాద్‌జిల్లా మద్రం బొగ్గుగనులసమీపంలో పోలీసులతో గురువారం జరపబడిన ఎదురుకాల్పులలో సీపుల్పువార్ గ్రూపుకు చెందిన ఒక నక్సలైట్ మరణించాడు.

అజ్ఞాతంలోవున్న నక్సలైట్ల కోసం గాలిస్తున్న పోలీసుబృందం ఒక రహస్య స్థావరంపై దాడిచేయగా, నక్సలైట్లు కాల్పులు జరిపారని, పోలీసులు జరిపిన ఎదురు కాల్పులలో సీపుల్పువార్ గ్రూపుకు చెందిన సెంట్రల్ ఆర్గనైజర్ మరణించారని పోలీసులుతెలిపారు. ఇరవై నక్సలైట్లుతప్పించుకున్నారు. పారిపోయే ముందు వారు పోలీసులపై నాటుబాంబులు విసిరారు.

అయుధాలను, ఒకరైఫిల్, నక్సలైట్ సాహిత్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

మేఘాలయలో మిశ్రమ ప్రభుత్వమే

షిల్లాంగ్, ఫిబ్రవరి 5 . మేఘాలయ రాష్ట్రంలో మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు రాజకీయపార్టీలుప్రయత్నాలు చేస్తున్నాయి, 60 మంది సభ్యులుగల మేఘాలయ శాసనసభలో ఏ పార్టీకికూడా విస్పష్టమైన మెజారిటీ లభించలేదు.

21 స్థానాలలో కాంగ్రెస్(ఐ) అగ్రస్థానంలోవుంది. మంత్రివర్గం ఏర్పాటుకు వడ్డన తెలుపవలసిందిగా పలు రాజకీయ పార్టీలకు, ఇండిపెండెంట్లకు కాంగ్రెస్ (ఐ) పార్టీ సూచనలు చేసింది.

19 స్థానాలు సంపాదించిన హిల్ ఎపుల్ యూనియన్ కూడా ప్రభుత్వం ఏర్పాటుకు తనకుగల అవకాశాలను అన్వేషిస్తున్నది. ఇండిపెండెంట్లను, ఇతర పార్టీలవారిని లోబరచుకోడానికి తీవ్రంగా యత్నిస్తున్నది.

కాంగ్రెస్ (ఐ)కి బలంగా వుంటూ వున్న గారో సర్వతంత్రప్రాంతాలలో కలిగిన పరాజయం కాంగ్రెస్ (ఐ) నాయకులను కుంగదీసింది.

ఎన్నికలలో పార్టీపరాజయాలు దారితీసిన పరిస్థితులను మదింపు చేయడానికి కేంద్రకార్మికమంత్రి శ్రీ పి.ఏ.సంగ్మా, ముఖ్యమంత్రి కెప్టెన్ డబ్ల్యు.ఏ.సంగ్మా. వారీఎరియలకుడు శ్రీ రాజేష్ పైలట్ పార్టీ కార్యకర్తలతో చర్చలు జరిపారు.

ఏ పార్టీకూడా విస్పష్ట మెజారిటీ సాధించలేకపోవడం దాదా. దురదృష్టకరమని, గారో కొండలలో కాంగ్రెస్ (ఐ)కి కలిగిన పరాజయం విగ్రాంతి కలిగించిందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

మేఘాలయ మంత్రివర్గం ఏర్పాటులో 9 మంది ఇండిపెండెంట్లు కీలకపాత్ర వహించనున్నారు. అయితే పార్టీ పిరాయింపులు నివేర చట్టంక్రింద ఇండిపెండెంట్లు ఏ రాజకీయ పార్టీలోనూ చేర దానికి వీలులేదు కాని మద్దతు యివ్వడానికి అభ్యంతరం వుండదు.

ముఖ్యమంత్రి కెప్టెన్ డబ్ల్యు. ఎ. సంగ్మా గురువారం సాయంత్రం షిల్లాంగ్‌కు రాగానే కొత్తమంత్రి వర్గం ఏర్పాటుకు ప్రయత్నాలు ప్రారంభించాడు.

హిల్ పీపుల్ యూనియన్ కూడా మాజీ ముఖ్యమంత్రి శ్రీ బి. బి. లింగ్‌డోహ్ అధ్యక్షతన సమావేశమై పరిస్థితిని సమీక్షించింది.

ఇదిలావుండగా 5 స్థానాలుగల హిల్స్ స్టేట్‌పీపుల్స్ డెమొక్రాటిక్‌పార్టీ, అల్ పార్టీ హిల్ లీడర్స్‌కాన్ఫరెన్సు, వర్కింగ్ డిమాండ్ ఇంప్లిమెంటేషన్ కన్వెన్షన్‌లు ఒక కూటమిగా ఏర్పడ్డాయి. ఈ మూడు ప్రాంతీయపార్టీలు సభ్యులబలంలోమిన్నది.

మేఘాలయలో రెండుస్థానాల ఫలితాలను నిలిపివేయడం జరిగింది. ఇవికూడా వెలువడితేగాని మంత్రివర్గం ఏర్పాటు విషయం ఒక అంతికికారాదు.

ఏది ఎలావున్నా అత్యధిక బలంగల ఏకైక పార్టీగా మంత్రివర్గం ఏర్పాటుకు కాంగ్రెస్(ఐ) నిర్ణయించుకుంది.



దూరదర్శన్‌లో జరిగిన విధ్వంసకాండ

కాల్పులపై బి.జె.పి. ఖండన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 5 : జాతీయ దృక్పథంతో "రమన్" టి.వి సీరియల్ నిలుపుదల చేయవలసిందిగా దూరదర్శన్ ముందు ప్రశాంతంగా ప్రదర్శనలు జరుపుతున్న తమ కార్యకర్తలపై 15 రౌండ్ల పోలీసు కాల్పులు జరపడంపట్ల నగర బి.జె.పి. ప్రధానకార్యదర్శి శ్రీ జి.ఆర్. కడుణాకర్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.

జాతీయ సమగ్రతకు విఘాతం కలిగిస్తూ, మత విద్వేషాలను రెచ్చగొట్టే, చరిత్ర వాస్తవాలను వ్యతిరేకిస్తున్న "రమన్" టివి సీరియల్‌ను నిలుపు చేయవలసిందిగా 600 మంది తమ పార్టీ కార్యకర్తలు టి.వి. కేంద్రం ముందు ప్రదర్శనలు జరుపుతుండగా పోలీసులు కాల్పులు జరిపారని, ఎమ్. ఎల్. ఏ. లు శ్రీయుతులు ఎ. నరేంద్ర. లడ్డం దాల రెడ్డి, ఎన్. ఇంద్రసేనారెడ్డి, వి. శ్రీరాములు, నగరయువ మోర్చా అధ్యక్షులు శ్రీ శంకర రావులతోపాటు పలువురు కార్యకర్తలను, కార్పొరేటర్లను అరెస్టు చేశారని ఆయన ఈ ప్రకటనలో ఆరోపించారు.

ఈ కాల్పుల సంఘటనపై న్యాయ విచారణ జరిపించాలని, దాడులైన పోలీసులను సస్పెండ్ చేయాలని ఆయన ఈ ప్రకటనలో డిమాండ్ చేశారు.

రంగారెడ్డి జిల్లా వి. కె. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. సుధాకర శర్మ ఒక ప్రకటనలో పోలీసుల కాల్పులను తీవ్రంగా ఖండించారు.

"రమన్" టి.వి. సీరియల్‌ను కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలుపు చేయాలని ఆయన కోరారు.

ఎ. పి. వి. ఎ. రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ దబ్బుల్ కూడా ఈ ప్రకటనలో పోలీసుల కాల్పులను ఖండించారు.

నదిలో 70మంది సమాధి

బిలాస్‌పూర్, ఫిబ్రవరి 5 : ఇక్కడకు 54కిలోమీటర్ల దూరంలో బిలాస్‌పూర్ మండ్లరోడ్‌వద్ద బురవారంరాత్రి పెళ్ళి బృందాన్ని తీసుకువెడుతున్న ప్రయివేట్ బస్ లోతైన జలాశయంలో పడిపోగా 70 మంది మునిపోయారు. ముగ్గురికి గాయాలు తగిలాయి.

బస్‌లో 88మంది ఉన్నారని, బస్ ఇక్కడనుంచి బిలాయికు వెళుతున్నదని తగా ఈ ప్రమాదం జరిగిందని కలెక్టర్ శ్రీ భగీరథప్రసాద్ చెప్పారు, వారంతా పెళ్ళికి వెడుతున్నారు.

ఇప్పటివరకు51మందిమృతదేహాలను వెలికితీశారు. మిగతా మృతదేహాలకై గాలిస్తున్నారు. 16మంది వైద్యకంగా ప్రమాదంనుంచి బైటపడ్డారు. రక్షణ కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతున్నాయని అధికారవర్గాలు చెప్పాయి.

ఖామరి, బెర్గి అనకట్టలవద్ద నుండి ప్రమాదస్థలికి క్రేన్‌లను తరలించారు. శవాలను ఇక్కడి ఆసుపత్రులకు చేర్చడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

ప్రమాదంవార్త తెలియగానే సమీప గ్రామ ప్రజలు దాదాపు 1500మంది అక్కడికి వెళ్ళారు. ఆ ప్రాంతంలో ఉద్రిక్తపరిస్థితి ఏర్పడింది. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు గట్టి బందోబస్తుచేశారు.

ముఖ్యమంత్రి శ్రీ మోతీలాల్ వోరా ఈ సంఘటనపై మేజిస్టీరియల్ విచారణకు ఆదేశించాడు. మృతుల బంధువులకు 5వేలరూపాయలు చొప్పున, గాయపడినవారికి 2వేల రూపాయలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాడు.

ప్రతినిధుల సభలో రీగన్‌కు చుక్కెదురు

వాషింగ్టన్, ఫిబ్రవరి 5 : నికరాగువాలోని మార్క్సిస్టు ప్రభుత్వంపై పోరాడుతున్న కాంట్రాతిరుగుబాటు దారులకు 360 లక్షల డాలర్ల సహాయం అందించాలన్న అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ అభ్యర్థనను ప్రతినిధులసభ బుధవారంనాడు తోసిపుచ్చింది. రీగన అభ్యర్థననుతోసి పుచ్చడానికి ముందు ఈ విషయంపై సభలో చర్చ తీవ్రస్థాయిలో జరిగింది

బిల్లును ఆమోదించ డానికి ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నించింది అయితే డెమొక్రాట్ల ప్రాబల్యం వున్న ప్రతినిధులసభ 219-211 ఓట్ల భేదాతో అభ్యర్థిని అభ్యర్థనను తిరస్కరించింది

మధ్య అమెరికాలో రీగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి ప్రతినిధుల సభ నిర్ణయం దాపుడెబ్బ అని వాషింగ్టన్ పోస్ట్ వ్యాఖ్యానించింది.

"రాజ్యాంగ ప్రతిష్టంభనకే గవర్నర్‌పై విమర్శలు"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 5 : రాష్ట్రంలో రాజ్యాంగ ప్రతిష్టంభన సృష్టించడానికే తెలుగుదేశం మంత్రులు గవర్నర్‌ను విమర్శిస్తున్నారని మాజీ మంత్రి. కాంగ్రెస్ నాయకుడు శ్రీ పి. గోవర్ధనరెడ్డి అరోపించాడు.

ఈ గవర్నర్ క్రింద పనిచేయడం ఇష్టం లేకపోతే, లదపీఠాల మంత్రి శ్రీ ముద్దుకృష్ణమనాయుడు మంత్రి పదవికి రాజీనామా చేయాలని, శ్రీ గోవర్ధనరెడ్డి గురువారం జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో డిమాండ్ చేశారు.

శ్రీ ముద్దు కృష్ణమనాయుడు గవర్నర్‌పై తీవ్రమైన అరోపణలు చేయడం దురదృష్టకరమని, అయనఅన్నారు.

కొత్తగా రాజకీయాలలోకి ప్రవేశించి, రాజకీయ పరిజ్ఞానంలేని శ్రీ నాయుడుకు పరిపాలనా అనుభవం లేదని విమర్శించాడు.

శ్రీనాయుడు విద్యామంత్రిగా వున్న వ్యక్తు, డిగ్రీ, జూనియర్ కళాశాల అనుమతికై ప్రైవేటు యాజమాన్యంనుండి డబ్బు వసూలుచేయడంవల్ల ముఖ్యమంత్రి అయిన్న మాట్లాడవని నుండి పర్యవసానాలు అనుభవించవని శ్రీనాయుడు, శ్రీ చంద్రబాబునాయుడు కాళ్లుపట్టుకొని తిరిగి మంత్రివదవి సంపాదించుకున్నారని శ్రీ గోవర్ధనరెడ్డి అన్నాడు.

అటువంటి వ్యక్తి దేశ చరిత్రలో దాగస్వామి అయిన దేవాదాయ వ్యక్తికి కృషి చేసిన శ్రీమతి కుముద్‌బెన్ జోషిని విమర్శించడం హాస్యాస్పదమని, అయన అన్నాడు.

కాంగ్రెస్ మంత్రి వర్గం కంటే తెలుగుదేశం మంత్రివర్గం కొన్నివందల రెట్లు డబ్బును ఇచ్చు చేస్తోందని అయన చెప్పాడు.

పెన్షన్ కార్యాలయం ఉద్యోగుల అవినీతి

హైదరాబాద్, ఫిబ్రవరి 5 : పంజాగుట్ట పెన్షన్ చెల్లింపు కార్యాలయంలో అవకతవకలు పాల్పడిన ఐదుగురు ఉద్యోగులపై శాఖపరమైన చర్య తీసుకోవాల్సిందిగా అవినీతి నిరోధకశాఖ బ్యూరో ప్రభుత్వాన

నేరస్థుల్లో నూటికి30 మందికే శిక్షలు

నెల్లూరు ఫిబ్రవరి 5 : నేరాలుచేసి పట్టుబడినవారిలో కేవలం30శాతంమంది మాత్రమే శిక్షింపబడుతున్నారని, ఇది చాలా సిగ్గుపడవలసిన విషయమని, పట్టుబడిన నేరస్థులపై తగిన సాక్ష్యంచెప్పం దుకు ప్రజలు వెనుకంజవేయడం, పోలీసులు సక్రమంగా కేసులనమోదుచేయక పోవడం, చట్టంలోవున్న లొసుగులు కారణంగా నేరస్థులు శిక్షనుండి తప్పించుకుంటున్నారని రాష్ట్ర హోంమంత్రి డా. కోడెలశివప్రసాద్ నిన్నిక్కడనూతనంగా నిర్మించిన పోలీసు కంట్రోల్‌రూమ్ ప్రారంభోత్సవ సభలో తెలిపారు.

తప్పుకున్న నేరస్థులు తిరిగి నేర దేవిలాన్ని గడుపుతున్నారని ఆయన అన్నారు. ప్రజల సహకారం లేనిదే పోలీసులు నేరాలను అదుపులో పెట్టలేరని ఆయన అన్నారు.

రాష్ట్రంలో యిటీవలి కాలంలో ట్రాఫిక్ సమస్య ఎదురవుతోందని పెచ్చు పెరిగిపోతున్న వాహనాలకు అనుగుణంగా రోడ్లు లేకపోవడం, ట్రాఫిక్ నిబంధనలను ప్రజలు పాటించక పోవడంవల్ల ట్రాఫిక్ సమస్య ఎదురవుతోందని ఆయన అన్నారు.

ట్రాఫిక్‌సమస్యను ఎదుర్కొనేందుకు ట్రాఫిక్ పోలీసునిప్పుడిపెంచుతున్నట్లు మంత్రి చెప్పారు.

రు 6లక్షలఖర్చుతోనిర్మించిన పోలీసు స్టేషన్ భవనాల సముదాయాన్ని మంత్రి ప్రారంభించారు. సభకు జిల్లా కలెక్టరు శ్రీ ప్రశాంత మహాపాత్ర అధ్యక్షత వహించారు. ఐ.జి.పి శ్రీ రాజన్, డి.ఐ.జి. శ్రీ శరత్‌చంద్ర, ప్రజావరివర్ చైర్మన్ శ్రీ దేగా నరసింహారెడ్డి,ఎస్.పి శ్రీ పూర్ణచంద్రరావు తదితరులు ఈ సభలో పాల్గొన్నారు. (నవా)

22 లోగా కేంద్రంలో కూడికలు, తీసివేతలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5 :

ఈనెల 22న పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యేలోగా కేంద్రమంత్రి వర్గాన్ని పునర్నిర్మించాలని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీయోచిస్తున్నారు. అంశీ కాకుండా కాంగ్రెస్(ఐ) పాలనలో వున్న కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కూడా ఉద్వాసన తప్పదని తెలుస్తోంది.

ప్రస్తుతం కేంద్ర మంత్రి మండలిలోని మంత్రులు రెండు లేదా మూడుశాఖలను నిర్వహిస్తున్నారు.దీనితో అయాశాఖల పనితీరు మందగిస్తోందని ప్రధాని భావిస్తున్నారు. శ్రీ శివశంకర్ ప్రణాళిక పథకాల అమలు న్యాయశాఖలను పర్యవేక్షిస్తున్నారు. శ్రీ నారాయణదత్ తివారీ, ఆర్థిక, వాణిజ్య శాఖలను చూస్తున్నారు.

అంతకు ముందు శ్రీయతులు ఎ.కె.సేన్ ఏ.బి.ఏ ఘనీఖాన్‌చౌదరి, గులాంనబీ ఆజాద్ అటల్‌సింగ్, కె.కె.తివారీ పర్యవేక్షించిన మంత్రిత్వశాఖలు కూడా వున్నాయి

ఈనెల 22నుండిబడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నందున మంత్రి వర్గాన్ని పునర్నిర్మించ వలసిన అవసరం ఎంతైనా వుందని ప్రధాని భావిస్తున్నారు బహుశా యీ మార్పు సైతేరం లోనేజరుగవచ్చునని పార్టీ వర్గాలు అంటున్నాయి.

ఈ మంత్రివర్గ పునర్నిర్మాణంలో ప్రాంతీయ ప్రాతినిధ్యంలో అసమానతలను తొలగించటానికి యువతకు స్థానం కల్పించటానికి ప్రాధాన్యం లభిస్తుంది ప్రస్తుతం మంత్రి మండలిలో రెండు రాష్ట్రాం వారికి అధిక ప్రాతినిధ్యం వుంది. ప్రతిమంత్రి పని తీరును, పాపులారిటీని ప్రధాని శ్రీ రాజీవ్ స్వయంగా పరిశీలించి అంచనా వేశారు.

కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆ పదవి నుండి తప్పించి వారిని కేంద్ర మంత్రి మండలిలోకి తీసుకునే అవకాశం కూడా లేక పోలేదు. కొన్ని మంత్రిత్వ శాఖలలో అధికారులకు మార్గదర్శకత్వం వహించటంలో వైఫల్యం ఎక్కువగా వున్నదని ప్రధాని భావన. అందువల్ల ఆయా శాఖలకు నూతన నాయకత్వాన్ని అందించాని ఆయన అనుకుంటున్నారు.

ప్రస్తుతం దేశంలో నెలకొన్నఆర్థిక రాజకీయ క్లిష్ట పరిస్థితుల దృష్ట్యా రెండేళ్ల లోపునాటే సాధారణ ఎన్నికలు జరుగనున్నందున కేంద్ర ప్రభుత్వం పనితీరును మెరుగుపరచి పటిష్టం చేయాలని శ్రీ రాజీవ్ యోచిస్తున్నారు.

అందువల్ల కాంగ్రెస్ (ఐ) పాలనలో వున్న కొన్ని రాష్ట్రాం ముఖ్యమంత్రులకుకూడా ఉద్వాసన తప్పదని పార్టీ వర్గాలు అంటున్నాయి. పాలనలో అసమర్థత, అవినీతివాదం పెరిగిన రాష్ట్రాంలో యీ ఉద్వాసనలనివార్యం అవుతోంది.

ఈపరిస్థితిని దృష్టిలో వుంచుకుంటే బీహార్‌లో నాయకత్వం మార్పు తప్పేట్టు లేదు. ముఖ్యమంత్రి శ్రీదూబేపై అసమ్మతి వాదులు అనేక ఫిర్యాదులు చేశారు. సహకార బుణాల పంపిణీలో అవకతవకలు, రాష్ట్రంలో నక్సలైట్ల కార్యకలాపాల తీవ్రత వంటి అంశాలపై వీరు ఫిర్యాదులు చేశారు.

శ్రీదూబే సహకార బుణాల పంపిణీ గురించి ప్రధానికి స్వయంగా వివరించారు. నక్సలైట్లను అణచివేసి శాంతి భద్రతలను కాపాడటానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నామని శ్రీ దూబే సమర్థించుకున్నా కేంద్ర నాయకత్వం సంతృప్తి చెందలేదని తెలుస్తోంది.

అలాగే గుజరాత్, మధ్యప్రదేశ్, ఒరిస్సాలలో కూడా నాయకత్వాన్ని మార్చాలని అసమ్మతివాదులు కేంద్రాన్ని వత్తిడిచేస్తున్నారు .అయితే యీ విషయంలో ప్రధాని యింకా స్పష్టమయిన యోచనను రూపొందించుకోలేదు

వరదరాజస్వామి ప్రాజెక్టు 1990నాటికి పూర్తి

కర్నూలు ఫిబ్రవరి 5 :

వరదరాజ స్వామి ప్రాజెక్టును 1990నాటికి పూర్తి చేస్తామని భారీ నీటిపారుదల శాఖ మంత్రి శ్రీకె.ఇ.కృష్ణమూర్తి తెలిపారు. రు 70లక్షల వ్యయంతో మట్టి డాం నిర్మాణం పనులో సగం పూర్తిచేశామని మిషినరీ కనులకు గాను రు.రెండున్నర కోట్ల విలువగల పెరట్లను పిరిచామని తెలిపారు

కాలువల త్రవ్వకానికి, గేట్లస్థాపనకు గాను రు 5కోట్ల మంజూరీ కోరామని, నిధులు రాగానే పని ప్రారంభిస్తామని చెప్పారు ప్రాజెక్టు నిర్మాణానికి ఇంత వరకు రు.రెండుకోట్ల 20లక్షలు విడుదల చేశామని చెప్పారు.

ప్రాజెక్టు నిర్వాసితులైన పెద్దవెదురు గ్రామస్తులకు 162లక్షల నిర్మిస్తున్నామని గిరిజన మంచి బాలికల కోసం ఇదుబుంద గ్రామంలో వసతిగృహం పాఠశాల నిర్మిస్తున్నామని చెప్పారు

ఈప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే ఆళ్ళకూడు తాలూకాలోని పదిహేను ఎకరాలకు నీరుగాను, మరో 4వేల ఎకరాలకు కాలువల ద్వారాను సాగునీరు అందుతుందని మంత్రి చెప్పారు. అంతే కాకుండా భూగర్భజల పంపిణీ కూడా పెరుగుతుందని తెలిపారు.

ఈ ప్రాజెక్టుకు అనుమతి తీసుకొని రావడానికి నంద్యాల ఎం.పి.శ్రీమద్దూరి సుబ్బారెడ్డి చేసిన కృషికి ఆయనను మంత్రి అభినందించారు. (కం)

అనంతపురం, ఫిబ్రవరి 5 :

ధర్మవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఈ నెల 5,6,7 తేదీలలో జిల్లా వైద్యశిబిర ప్రదర్శన నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి జి. ఇందిర తెలిపారు.

ముఖ్యమంత్రి దుబారా మాటేమిటి?: గిరిప్రసాద్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 5 : రాష్ట్ర గవర్నరుపై ఇటీవల వచ్చిన వివాదాన్ని పురస్కరించుకొని రాష్ట్ర మంత్రిమండలి గవర్నర్ అధికవ్యయం చేస్తున్నదని ధ్వజం ఎత్తిందని సి.పి.బి. రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ ఎన్. గిరిప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బడ్జెట్‌లో కేటాయించిన నిధులమేరకే గవర్నర్ ఖర్చుచేస్తారని, ఒక వేళ గవర్నర్ నిధులను అధికంగా ఖర్చు చేస్తే రాష్ట్రప్రభుత్వం ఏమిచేస్తుందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర గవర్నర్ అధిక వ్యయంపై మంత్రిమండలి ఆమోదించిన తీర్మానాలలో నిజాయితీ లోపించిందని ఆయన ఈ ప్రకటనలో అన్నారు. నృదాగా ఖర్చు చేస్తున్నారని కేవలం గవర్నర్ ఒక్కరినే ఎందుకు నిగ్గదీయాలని శ్రీ గిరిప్రసాద్ మంత్రి మండలిని ప్రశ్నించారు.

తన వ్యక్తిగత ప్రతిష్టను ఇనుమడింప చేసుకోడానికి ముఖ్యమంత్రి ప్రజాధనాన్ని మంచినీళ్లుగా ఖర్చుచేస్తున్న విషయం అందరికీ తెలిసిందేనని, ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లను, ప్రభుత్వ వాహనాలను వినియోగించుకోవడం, ఇటీరాలను నిర్మించుకోవడం, తెలుగు సమాచారంపై ఖర్చుచేయడం, జనవరి 9వ తేదీన నగరంలో నిర్వహించిన ర్యాలీకోసం ర్యాలీలను నిర్వహించడం ముఖ్యమంత్రి నిధులను దుర్వినియోగం చేయడంకాదా అని ఆయనప్రశ్నించారు. ముఖ్యమంత్రి బిడుసను అధికంగా ఖర్చు చేస్తున్నారనే విషయంలో ఇవికొన్ని ఉదాహరణలు మాత్రమేనని ఆయన అన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం రెండవ ఎయిర్ బస్ మంత్రివర్గం. ఈ మంత్రివర్గంపట్ల ప్రజాదరణ ఎంతవృదాగా ఖర్చుకావడం లేదు.? ఇంతవృదాగా ఖర్చుచేస్తున్న ముఖ్యమంత్రికి అటువంటి తీర్మానాన్ని మంత్రి మండలిలో ఆమోదించేనైతిక హక్కులేదని ఆయన అన్నారు.

రాష్ట్రప్రభుత్వం రూపొందించిన ప్రసంగ పాఠాన్ని రాష్ట్ర రాజ్యాంగనేత అయిన గవర్నర్ రాష్ట్ర అసెంబ్లీలో చదవవద్దనికేనా, లేక తప్పుడు నిర్ణయాలను సంతకం చేయడానికా అని శ్రీ గిరిప్రసాద్ ప్రశ్నిస్తూ. ముఖ్యమంత్రి నివాసానికి 1983 నుంచి అనధికారంగా ఖర్చుచేసిన రు. 3.16 లక్షలు సంబంధించి ఇటీవల రాష్ట్ర గవర్నర్ ఒక నోటిఫికేషన్ జారీచేసారని ఆయన ఈ సందర్భంగా ఈ ప్రకటనలో గుర్తు చేశారు.

తె.దే. సవాల్

(1 వ పేజీ తరువాయి)

అధికారంలోవున్న కాంగ్రెస్ (ఐ) పార్టీ నాయకులు, అప్పటి రాష్ట్రగవర్నర్ శ్రీ రామ్‌లాల్‌తో కుమ్మకై పార్టీనాయకులు శ్రీ రామారావును కాత్కాలికంగా 1984లో అధికారంలో నుండి దించినా ప్రజాబలంలో ఆయన తిరిగిముఖ్యమంత్రి పదవి చేపట్టిన సంగతి తెలిసికూడా శ్రీ శ్రీనివాసులురెడ్డి అలాంటి ప్రతిజ్ఞ చేయడం అవివేకమని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

"తాను అనుకున్నట్లు జరుగుతుందని శ్రీ శ్రీనివాసులురెడ్డి కన్నకలలు, కలలై పోయాయి. గుడివారం రాత్రి హరిరంగ సభకు తక్కువసంఖ్యలోహాజరైనజనాన్ని చూసినా ఆయన ప్రగల్భాలు పనికట్టి మానుకొనివుండవలసింది.పదవిలోవుండగా శ్రీ శ్రీనివాసులురెడ్డి ముఖ్యమంత్రి శ్రీ రామారావును ఎంతగానో ప్రశంసించి పదవిపోగానే ఆయనను చెడ్డవానిగా చిత్రీకరించడం చూస్తే శ్రీ శ్రీనివాసులు రెడ్డి "ఏడుదాటాక తెప్ప తగలేసే" రకమని ప్రజలు ఏనాడో గమనించారు అని ఆ సంయుక్త ప్రకటనలో తెలిపారు.

శీనయ్యనేనకే బలంవుంటే రాజీయే ఎన్నికలలో శీనయ్యనేన తరపున అభ్యర్థులను పోటీపెట్టి తమ సత్తా ని రూపించుకోవాలని వారు సవాల్ చేశారు.

రష్యాకే నెహ్రూ గోల్డ్‌కప్

విశాఖపట్నం, ఫిబ్రవరి 5 ఇక్కడ గురువారం సోంపోండ్‌లో జరిగిన ఏడవ జవహర్‌లాల్‌నెహ్రూ అంతర్జాతీయగోల్డ్‌కప్ ఫుట్‌బాల్ ఫైనల్ పోటీలో సోవియట్ యూనియన్ 2.0 తేడాతో ఘనవిజయం సాధించి కప్‌ను కైవసం చేసుకొంది. సోవియట్ యూనియన్ గత నాలుగు సంవత్సరాలుగా వరుసగా కప్‌ను స్వాధీనము చేసుకొంటూవస్తోంది.

సోవియట్ యూనియన్ విజయంపై మొదటి నుంచి ఎవరికీ ఎట్టి అనుమానం లేదు. సోవియట్‌యూనియన్ పోలాండ్‌పై అన్ని విభాగాలలోనూ తన ఆధిక్యతను మరొకసారినేడు నిరూపించుకొంది.

బల్గేరియా, హంగరీలపై జరిగిన లీగ్ పోటీలో పోలాండ్ విజయం సాధించడంతో పోలాండ్ ఈ రోజు విజృంభించి ఆడుతుందని అందరూ ఆశించారు. అయితే ఆ దేశపు ఆటగాళ్ళు ఆశించిన మేరకు ఆడలేకపోయారు.

ఈ ఏడవ అంతర్జాతీయ గోల్డ్‌కప్ పోటీలో ఈరోజు సాధించిన విజయంతో వరుసగా ఆధిన అన్ని ఆటలను గెలుచుకొని ఘనత రష్యా సాధించుకొంది.

సోవియట్ యూనియన్ గోల్‌కీపర్ ఆలెగ్జీ మిఖైలోవ్ చెంకో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయమంత్రి శ్రీమతి షీలా దీక్షిత్ నుండి కప్ అందుకున్నాడు.

తమిళనాడుకు ధాన్యం దొంగరవాణా ఆటకట్టు

నెల్లూరు, ఫిబ్రవరి 5 : నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుండి తమిళనాడుకు అక్రమంగా రవాణాఅవుతున్నధాన్యాన్ని స్థానిక విజిలెన్సు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎ. ఆర్. కె. రాజు కావు కాని, లారీతోసహా పట్టుకున్నారు. లారీ డ్రైవర్‌ను అరెస్టుచేసారు. 6లక్షల విలువగల ధాన్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

కోవూరుకు చెందిన రైస్‌మిల్ అధినేత పన్నీపాల రమేష్‌రెడ్డి, డీలర్ పన్నీపాల సుబ్రహ్మణ్యం ప్రకాశం జిల్లాకు చెందిన ధాన్యం పరిమిట్లను రు.3 వేంకు కొనుగోలు చేసి తమిళనాడుకు అక్రమంగా తరలిస్తున్నారని సి. ఐ. చెప్పారు.

ధాన్యం పర్మిట్‌పై చెక్‌పోస్టు ముద్ర వదకుండా అనేకసార్లు ధాన్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్నారని, పర్మిట్ లేకుండా జీరాక్సు కాపీ మాత్రమే వారి వద్ద ఉందని, ఈ కేసు పూర్వాపరాల కోసం రమణారెడ్డి రైస్ మిల్లుపై దాడి చేసి 93 క్వింటాళ్ళ ధాన్యం, 354 క్వింటాళ్ళ దియ్యం స్వాధీనం చేసుకున్నట్లు సి. ఐ. చెప్పారు.

విజిలెన్స్ అధికారి శ్రీ పూర్ణప్రకాష్ ఆధ్వర్యంలోదాడులు జరిగాయి.దర్యాప్తు జరుగుతోంది.

రైతాంగానికి బుణాలు

కేంద్ర సహకార బ్యాంకు ద్వారా నెల్లూరుజిల్లాలోరబీపంటకుగాను రైతాంగానికి రెండుకోట్ల రూపాయలు. దీర్ఘకాలిక బుణాలుక్రింద రు 1.125కోట్లు అందజేసినట్లు జిల్లా బ్యాంకు అధ్యక్షుడు, జనరల్ మేనేజర్ ఒకసంయుక్తప్రకటనలో తెలిపారు.

రబీపంటకు బుణాలు తీసుకున్నవారు సకాలంలో చెల్లించిన ఎడల ప్రభుత్వం అనేక రాయితీలు కలిపిస్తోందని, వడ్డీలో 5.5 శాతం తగ్గింపు ఉందని వారు తెలిపారు.

ఉపరాష్ట్రపతి శ్రీ శంకరదయాళ్‌శర్మ ఈ నెల 1వ తేదీలో కేంద్ర మాజీ మంత్రి శ్రీ వి.సుబ్రహ్మణ్యంకు "అనువ్రత" అవార్డును బహుకరించిన దృశ్యం

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయము సంస్థ

[రిజిష్టర్డు] హైదరాబాదు

5_8_591, కాంధార కాంప్లెక్సు, అబిడ్స్, హైదరాబాదు-500 001.

ప్రకటన

ప్రకటన నంబ్యు : ఆర్.సి.నెం. 28/ఎ 2-1/87 తేదీ: 2-2-88

ఆంధ్ర ప్రదేశ్ గురుకుల విద్యాలయములో 1988-89 విద్యా సంవత్సరములో 5వ తరగతిలో చేరుటకై సమితి స్థాయి ప్రవేశ పరీక్ష ప్రకటన.

1) ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయముల సంస్థచే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో నిర్వహింపబడుచున్న ఈ క్రింది సూచింపబడిన గురుకుల విద్యాలయములో 1988-89 విద్యాసంవత్సరమునందు బదవతరగతిలో విద్యార్థిని విద్యార్థులను చేర్చుకొనుటకు, సమితి స్థాయిలో 3-4-88 మరియు 4-4-88 తేదీలలో ప్రవేశ వ్రాత పరీక్షలు నిర్వహింపబడుతాయి.

అ) జిల్లాలోపున్న బాలుర, మరియు బాలికల సాధారణ గురుకుల విద్యాలయములో ప్రవేశమునకు ఆయా జిల్లాకు చెందిన వారి మాత్రమే అర్హులు.

ఆ) శ్రీకాకుళము, విజయనగరము, విశాఖపట్టణము, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కర్నూలు, అదిలాబాదు, వరంగల్లు మరియు ఖమ్మం జిల్లాలోగల గిరిజన బాలుర మరియు బాలికల జిల్లాలోగల విద్యాలయములో మాత్రమే ప్రవేశమునకు అర్హులు.

ఇ) కృష్ణా జిల్లాలోని పులిగడ్డ (బాలుర) మరియు మెదక్ (బాలికల)లోని గురుకుల విద్యాలయములు (పాతవి) గుపామ బాలుల పిల్లలకు, పెట్టి దాకి నుండి విముక్తి పొందిన కూలి పిల్లలకు, పరిశుభ్ర వృత్తుల వారి పిల్లలకు, పెద్దాయిత కులము మరియు పెద్దాయిత తెగ గలవారి పిల్లలకు ప్రత్యేకించబడినవి. ఈ రెండు పాఠశాలలో ప్రవేశమునకు పైవర్గములకు చెందు రాష్ట్రములోని అన్ని జిల్లాలలో గ్రామీణ పట్టణ ప్రాంతములనందలి గుర్తింపబడిన పాఠశాలలో చదువుతున్న బాల బాలిక లందరూ అర్హులే. ప్రభుత్వ నిబంధనల సమన్వరించి రాష్ట్ర స్థాయిలో ఈ విద్యాలయములలదు ప్రవేశము యివ్వబడును.

ఈ) విశాఖపట్నం జిల్లాలోని సింహాచలము, కర్నూలు జిల్లాలోని శ్రీశైలము మరియు వర్గాండ జిల్లాలోని నాగార్జునసాగర్‌లో నిర్వహింపబడుచున్న వెనుకబడిన తరగతులకు చెందిన బాలుర గురుకుల విద్యాలయములో ప్రవేశమునకు అర్హత ఈ క్రింది విధముగా కలదు.

ఎ) సింహాచలము - ఆంధ్ర ప్రాంతము వారికి

బి) శ్రీశైలం - రాయలసీమ ప్రాంతము వారికి:

సి) నాగార్జునసాగర్ - తెలంగాణా ప్రాంతము వారికి.

ఈ పాఠశాలలో ప్రవేశము కోరు వారు వారి దరఖాస్తు నందు పలానా పాఠశాల అని నిశ్చయముగా తెలుపవలెను. లేనిచో అట్టి ప్రవేశమునకు అర్హత కోల్పోవుదురు.

నిబంధనలు

1) వయఃపరిమితి :

ఎ) పెద్దాయిత తెగలు, పెద్దాయిత కులములకు చెందనివారి బాలికలను 1-9-77 మరియు31-8-79 తేదీల మధ్య పుట్టి ఉండాలి. అనగా 31-8-88 నాటికి 9 సంవత్సరములు నిండి 11 సంవత్సరములలోపు వయస్సు కలిగి ఉండాలి.

బి) పెద్దాయిత తెగలు, పెద్దాయిత కులములకు చెందిన బాల బాలికలు 1-9-75 మరియు 31-8-79 తేదీల మధ్య పుట్టి ఉండాలి. అనగా 31-8-88 నాటికి 9 సంవత్సరములు నిండి 13 సంవత్సరములలోపు వయస్సు కలిగి ఉండాలి.

2) ఆదాయ పరిమితి:

ప్రవేశ పరీక్షలో కనబరిచిన ప్రతిభ ఆధారముగా 12,000 రూపాయలు లోపు సంవత్సర ఆదాయము కలిగిన బాల బాలికలకు ప్రవేశము కల్పింపబడును. ఇంకనూ సీట్లు మిగిలినచో 15000 రూపాయలలోపు సంవత్సర ఆదాయము కలిగిన బాల బాలికలకు మరియు అతుపరి సీట్లు మిగిలినచో 18000 రూపాయలలోపు సంవత్సర ఆదాయము కలిగిన బాల బాలికలకు ప్రాధాన్య క్రమముగా ప్రవేశము కల్పించబడును. ఉద్యోగస్తుల విషయములో సంవత్సర ఆదాయము వారికి వచ్చే అన్ని ఎంబెనెన్సులతో కలిపిన మొత్తము జీతము పరిగణలోనికి తీసుకొనబడును.

3) విద్యార్హతలు :

బాలుర/బాలిక 1986-1987 మరియు 1987-88 విద్యాసంవత్సరములో నిరవధికముగా గ్రామీణ ప్రాంతము నందు గల రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖచేగుర్తింపబడిన పాఠశాలలో 5తరగతిలోనైనా చదువుచుండవలెను.

ఎ) పెద్దాయిత కులములు మరియు తెగలకు చెందిన బాలబాలికలకు పట్టణ ప్రాంతములలో గల ప్రభుత్వముచే గుర్తింపబడిన పాఠశాలలో చదువుచున్నవారు ప్రవేశ పరీక్షకు అర్హులే.

బి) పైన తెలిపిన వెనుకబడిన తరగతుల వారికి ప్రత్యేకించిన గురుకుల విద్యాలయములో ప్రవేశము కోరు బాలు పట్టణ ప్రాంతములోని గుర్తింపబడిన పాఠశాలలో చదువుచున్నవారు ప్రవేశ పరీక్షకు అర్హులే

సి) అంధ వసతిముందరి గురుకుల విద్యాలయములో హైదరాబాదు ప్రవేశము కోరు విద్యార్థులు అంధ వసతిముందరి ప్రభుత్వముచే గుర్తింపబడిన పాఠశాలలో చదువుచుండవలెను. అట్టి బాలురు 1986-87 మరియు 1987-88 విద్యాసంవత్సరములో నిరవధికముగా పై పాఠశాలలోనే ఏ తరగతులోనైనా చదువుచుండవలెను

4 పరీక్ష కేంద్రములు :

ప్రస్తుతపు సందర్భముల ఏర్పాటు జరిగక పూర్వముగల అన్ని సంబంధిత సమితి కేంద్రములుగా యున్న పట్టణములు/గ్రామములు/పరీక్ష కేంద్రములుగా నిర్ణయించబడినవి. ఆ కేంద్రములలో గల అభివృద్ధి విద్యా వ్యవస్థ కులు (నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్ సూపర్‌వైజర్లు) నిర్వహణలో పరీక్షలు జరుపబడును.

శ్రీ. ఇతర వివరములు :

1 ప్రతి గిరిజన గురుకుల పాఠశాలయందు 90 సీట్లు గలవు. వానిలో 70 సీట్లు పెద్దాయిత తెగలవారికి, 10 సీట్లు పెద్దాయిత కులముల వారికి, 4 సీట్లు వెనుకబడిన తరగతుల వారికి, 2 సీట్లు ఇతరులకు మరియు 4 సీట్లు ఏజెన్సీ ప్రాంతములో పనిచేయుచున్న ప్రభుత్వోద్యోగుల పిల్లలకు కేటాయించబడినవి. ఈ నాలుగు సీట్లలో ప్రవేశము కోరు విద్యార్థిని/విద్యార్థి తల్లి లేక తండ్రి గత 5 సంవత్సరముల నుండి ఆయా ఎజెన్సీ ప్రాంతమందు రాష్ట్ర ప్రభుత్వోద్యోగములో నుండవలెను.

2) ఇతర గురుకుల పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలనుసరించి నాలుగుశాతం సీట్లు పెద్దాయితెగలవారికి, 14 శాతం పెద్దాయితకులములవారికి, 25 శాతం వెనుకబడిన తరగతుల వారికి, 3 శాతం మిలటరీ ఉద్యోగస్తుల పిల్లలకు మరియు 3 శాతం వికలాంగులకు కేటాయించబడినవి.

3) వెనుకబడిన తరగతుల వారికి ప్రత్యేకించిన పాఠశాలలో (సింహాచలం, శ్రీశైలము, నాగార్జునసాగర్) 70 శాతం వెనుకబడిన తరగతుల వారికి (బిసి ఎ 20%, బిసి బి 28%, బిసి సి 3%, బిసి డి 19% (15 శాతం పెద్దాయిత కులములవారికి, 6 శాతం పెద్దాయిత తెగల వారికి 9 శాతం నోమాడిక్ ట్రైబ్స్ (సంచార జాతులు)వారికి కేటాయించబడినవి.

4) సమితి స్థాయిలో ప్రవేశ పరీక్షలు తెలుగు, లెక్కలు మరియు జనరల్ నాలెడ్జి (మాన్య సాంఘిక, శాస్త్రములో కూడిన) పాఠ్య విషయములో 31-12-87 నాటికి ముగింపబడు 4వ తరగతి పాఠ్య ప్రణాళిక ననుసరించి జరుపబడును. అన్ని గురుకుల పాఠశాలలో విద్యాబోధన తెలుగులో జరుపబడును.

5) ఈ ప్రకటన తేదీకి (అనగా 2-2-1988) పూర్వము న్యాయబద్ధమైన దత్తతపొంది, అట్టి దత్తత వివరములు బాలుర/బాలిక యీ దరఖాస్తు పెట్టుటకు ముందు చదివిన లేక చదువుచున్న పాఠశాల/ల/యందు ఆ విషయము నమోదు చేయబడిన/ఉన్న బాలుర/బాలిక ప్రవేశ పరీక్షకు అర్హులు. అయితే అటువంటి వారు దత్తతకు సంబంధించిన విషయములు పూర్తి రక్షాధికారము మావుతూ రిజిష్టరు డాక్యుమెంటులో యిజాపు పర్చవలెను. పై సవరించినట్లు యీ ప్రకటన తేదీ (2-2-1988) తరువాత దత్తత పొందిన విద్యార్థిని/విద్యార్థులు ప్రవేశ పరీక్షకు అర్హులు కారు.

6) వివిధ జిల్లాలలోనున్న గురుకుల పాఠశాల నివరములు, పరీక్ష కేంద్రములు (అనగా పూర్వపు సమితి కేంద్రస్థానములు పరీక్ష కేంద్రములుగా నిర్ణయింపబడుట జరిగినది) వివరములు మీకు దగ్గరలోగల మండల కేంద్రరెవెన్యూ అధికారులకు పంపడమైనది. మండల కేంద్రములలో నున్న విద్యాశాఖాధికారిని గూడ యీ వివరములో కలిసి తగువివరణ పొందవచ్చును. అటులనే విద్యాశాఖాధికారిని గాని, దగ్గరలోఉన్న గురుకుల విద్యాలయము యొక్క ప్రధానాధ్యాయుని గాని, జిల్లా ఉప విద్యాధికారిని గాని కలిసినను వివరములు దొరకును.

7) అర్హులైన విద్యార్థిని/విద్యార్థుల తల్లితండ్రులు / న్యాయబద్ధమైన సంరక్షకులు తమ బాలుని/బాలికను గురించి వివరములు తెలిపింది నమూనాలో తెల్లకాగితముపై పూర్తి వివరములతో తమ సంబంధిత గురుకుల విద్యాలయము ప్రధానాధ్యాయుని గారికి (అనగా యీక్రింది నివరణలో ఆయా జిల్లాల ఎదురుగా సూచించిన గురుకుల విద్యాలయమునకు శేరీ 29-2-88లోగా చేరునట్లు రిజిష్టరు లేదుడు ద్వారా పంపవలెను.

జిల్లా :		వివరణ	గురుకుల విద్యాలయ వివరణ
1) శ్రీకాకుళము	..	ప్రధానాధ్యాయులు	గురుకుల విద్యాలయము షెల్ మహమ్మదుపురం శ్రీకాకుళం జిల్లా-532 402.
2) విజయనగరము	..		బొబ్బిలి. విజయనగరము జిల్లా-532 558.
3) విశాఖపట్టణం	..		పరవీపట్నము, విశాఖపట్టణము జిల్లా-531 116.
4) తూర్పు గోదావరి	..		తూపతిపాలెం, కొడుకొండ మండలం, తూ. గో. జిల్లా-533 285.
5) పశ్చిమగోదావరి	..		అప్పంగి రాజగూడెం, చింతలపూడి మండలం, ప.గో. జిల్లా-534 456.
6) కృష్ణా	..		పులిగడ్డ, వయా అవనిగడ్డ కృష్ణా జిల్లా-521 123.
7) గుంటూరు	..		బాలికొండ, గుంటూరు జిల్లా-522 236.
8) ప్రకాశం	..		గనవవరం, త్రిపురాంతకం మండలం, ప్రకాశం జిల్లా-523 326.
9) నెల్లూరు	..		గండిపాలెం, ఉదయగిరి మండలము, నెల్లూరు జిల్లా-524236
10) కర్నూలు			దాకట్టు కాంపౌ, వి. క్యాంప్, కర్నూలు-518 002.
11) అనంతపూర్			కొడిగెనహల్లి వయాసేవామందిర్ హిందూపూర్, అనంతపూర్-515212.
12) కడప			ముక్కావారిపల్లె, కోడూరు, కడపజిల్లా-516 112
13) చిత్తూరు			గ్యారంపల్లి, బాయల్‌పాడు, చిత్తూరు జిల్లా-517213
14) అదిలాబాదు			బెల్లంపల్లి, అదిలాబాదు జిల్లా-504251
15) నిజామాబాదు			గురుకుల పాఠశాల (బాలుర) పోచంపాడు పోస్టు నిజాంసాగర్, నిజామాబాదు జిల్లా-503219
16) కరీంనగర్	..		పెద్దాపూర్ క్యాంప్, మేడ్‌పల్లి మండలం, కరీంనగర్ జిల్లా-505325
17) వరంగల్లు	..		జండాదుపల్లి, ములుగు మండలం, వరంగల్లు జిల్లా-506343
18) ఖమ్మం	..		ఎన్కూరు,ఖమ్మంజిల్లా507168
19) నల్గొండ	..		పర్వేయల్, వయా నారాయణపూర్ నల్గొండ జిల్లా-508253
20) మెదక్	..		లింగంపల్లి, వయా కామారెడ్డి మెదక్ జిల్లా-502345
21) మహబూబ్‌నగర్	..		పీర్‌పల్లి, తిమ్మాపూర్ పోస్టు వయా గద్వాల్ మహబూబ్‌నగర్ జిల్లా 509125
22) రంగారెడ్డి	..		కీర్‌గుట్ట, వయా ఘట్‌కేశర్ రంగారెడ్డి జిల్లా-501301
23) హైదరాబాదు	..		గవర్నమెంటు హైస్కూలు, జమిస్తాన్‌పూర్, ముషీరాబాదు, హైదరాబాదు-500048
24) హైదరాబాదు	..		ఉర్దూ స్కూలు, స్పెషల్ ఆఫీసర్ బుల్‌కుతుబ్‌షా ఉర్దూ గురుకుల పాఠశాల జాహుతాన, లాడ్‌బజార్ హైదరాబాదు-500002

దరఖాస్తు నమూనా

1) జిల్లా పేరు :
2) సమితి(పరీక్ష కేంద్రము) పేరు :
3) బాలుని/బాలిక పేరు :
4) తండ్రి పేరు(ఇంటి పేర

ఎదులేయువి యొనరించిన నరవర యస్పియము తన మనంబునకగు దా
నెరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకుడు : 1938- 1972

ఉపన్యాసాలు, కర్చులు

కొత్త ఢిల్లీలో అధికారంలో ఉన్నవారు ఒక సామ్రాజ్యాన్ని నడుపుతున్నారా? ఇంగ్లీషులో గవర్నరుగా వర్ణించబడేవారు వారి ప్రతినిధులా ? ప్రధానమంత్రిగా ఉన్న వ్యక్తి కన్నా రాష్ట్రపతిగా ఉండేవారే ఎక్కువ "అధికారం" కలవారా ? రాష్ట్రాలలో అధికారంలో ఉన్నవారికి కేంద్రంలో అధికారంలో ఉన్నవారిమీద కినుక వచ్చినప్పుడు రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తే ఏమి జరుగుతుంది? రాష్ట్రపతి ఈ రకం ఫిర్యాదులని ఆధారంగా తీసుకుని ప్రధానమంత్రిని మందలించగలరా ? ఇటువంటి ప్రశ్నలు ఎన్నయినా వేస్తూ ఉండవచ్చు లేదా వేసుకుంటూ ఉండవచ్చు. ఉన్నవాస్తవం మాత్రం ఏమిటంటే భారతదేశంలో ప్రధానమంత్రిగా ఉన్నవారే ఎక్కువ పలుకుబడి కలిగి ఉంటారు. బ్రిటిషుపరిపాలనలో ఉన్నవారికి ఇక్కడి రాష్ట్రపతి అక్కడి రాజు లేదా రాణి వంటివారని అనిపించవచ్చు. కొన్ని వందలసంవత్సరాల కింద బ్రిటన్‌లో అప్పటి రాజుగారి తల తీసివేసి గణరాజ్యం అనతగినది ఒకదానిని కొందరు నెలకొల్పారు కాని ఇది ఎంతో కాలం నిలవలేదు. బ్రిటన్‌లోలాగే కొన్ని ఉత్తర యూరోపుదేశాలలోనూ రాజులూ, రాణులూ కొనసాగుతున్నారు కాని అక్కడ ప్రజాస్వామ్యం కొరవడినదని ఎవరు అనగలరు ?

ఎన్నోరకాల అవసరాలనిగుర్తించే భారతరాజ్యాంగాన్ని రచించినవారు రాష్ట్రపతి, గవర్నరు పదవులని సృష్టించారు. అ.సం.రా.లో వలే ఇక్కడా నేరుగా అధ్యక్షుడిని ఒకరిని ఎన్నుకోవాలనే వాదం కొంత కాలంగా వినపడినా అది ఎక్కువ ఆదరణ పొందటంలేదు. ఏ వ్యవస్థ అయినా దుర్వినియోగానికి గురికావచ్చు. అంతమాత్రాన దానిని తొందరపడి ఆమూలాగ్రంగా మార్చాలనుకోవటం సరికాదనిపిస్తుంది.ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్నవారికి కేంద్రంలో అధికారంలో ఉన్నవారంటే గిట్టదు. వారికి హైదరాబాదులో రాజభవన్‌లో నివసించేవారు ఒక కంటుకంగా తోచవచ్చు. ఈ భావం వారిని అనేక విమర్శనలు చెయ్యటానికి ప్రేరేపించవచ్చు. శ్రీమతి కుముద్‌బెన్ జోషి గణతంత్ర దినంనాడు చేసిన ఉపన్యాసం అభ్యంతరకరం అనిపించవచ్చు. రాజభవన్ కర్చులు మితిమీరుతున్నాయని కూడా అనిపించవచ్చు. ఇలాగ అనిపించినప్పుడు గవర్నరు లేదా రాజప్రముఖ్ లేదా రాజ్యపాల్‌కి వ్యతిరేకంగా ప్రకటనలూ, తీర్మానాలూ వెలువడవచ్చు. ఇటువంటివి వెలువడినప్పుడెల్లా వాటిని విన్నవారికీ, వాటిని గురించి చదివినవారికీ వినోదం లభించినదని అనిపించినా అనిపించవచ్చు.

రైతుల ప్రదర్శనలు

భారతీయ కిసాన్ యూనియన్ ఆధ్వర్యంలో గత వారంరోజులుగా మీరట్‌లో వేలాదిమంది రైతులు పెద్ద ఎత్తున ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. మహారాష్ట్రలోని శ్రీ శరదపవార్ వలెనే, యు.పి.లో బి.కె.యు. నాయకుడు శ్రీ టికాయత్ రైతు ఉద్యమం ద్వారా రాజకీయాధికారం కోసం ప్రయత్నిస్తున్నారు. రైతు బాంధవునిగా పేరుపొందిన కీ.శే. చరణ్‌సింగ్ స్థానాన్ని తాను భర్తీ చేయగలనని ఆయన నమ్ముతున్నట్టు కనిపిస్తుంది. శ్రీ టికాయత్ నిరుడు పశ్చిమ యు.పి.లో పెద్ద యెత్తున ఆందోళన నిర్వహించి రైతులకు విద్యుత్ రేట్లుతగ్గింపచేయడంలోసఫలులయ్యారు.అప్పటి ఆందోళన సందర్భంగా అల్లర్లు జరిగాయి. పరిస్థితి కాల్పులు దాకా వెళ్ళింది. చాలా మంది అరెస్టయ్యారుకూడా. అయితే ఈసారి ఆందోళన ఇంతవరకు ప్రశాంతంగానే సాగుతోంది. వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటుధరలకోసం శ్రీటికాయత్ రైతులకు కూడగట్టి ఉద్యమం నడుపుతున్నారు. పరిస్థితి ప్రశాంతంగా వున్నా మీరట్‌లో ఉద్రిక్తత కొనసాగుతూ ఏ క్షణాన అల్లర్లు చెలరేగుతాయోనన్న భయం నెలకొని వుంది. రైతుల కోర్కెలు సమంజసంకాదని ఎవరు అనటంలేదుకాని ఆ కోర్కెల సాధనకు ఇలా ఆందోళనకు పూనుకొనడంలో ఔచిత్యాన్ని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ సంక్షోభం పరిష్కారం విషయంలో యు. పి. ప్రభుత్వం ఇంతవరకు స్పష్టమైన వైఖరిని చేపట్టినట్టు తోచదు. ఇది డివిజనల్ కమీషనర్ స్థాయిలో పరిష్కరించవలసిన సమస్యకాదు కనుక ప్రభుత్వం అవసరమైతే శ్రీ టికాయత్‌ను లక్నో పిలిపించి సంప్రతింపులు జరపడం మంచిది. రోజుల తరబడి నిర్విరామంగా సాగించే ధర్నాలు, రాస్తారోకోల వల్ల మంచికన్నా హానే ఎక్కువ జరుగుతుందని ఆందోళనకారులు గమనించాలి. ఒక వర్గంవారిని చూసి మరొక వర్గంవారు ఇలా తమ కోర్కెల సాధనల కోసం ఆందోళన మార్గాలను అవలంబిస్తే పరిస్థితి ఎక్కడకు దారి తీస్తుంది ? ప్రజాసేవకులమని చెప్పుకొనేవారు ప్రజాశ్రేయస్సును కూడా గుర్తించి వ్యవహరించగలరని ఆశించాలి.



రచయితలపై పన్నుల భారం తొలగించాలి

సాంఘిక ప్రజాస్వామ్యవాది

భారత జాతీయోద్యమ మహా నాయకుడు పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రపంచ ప్రఖ్యాత సాంఘిక ప్రజాస్వామ్యవాది.

ముందు చెప్పబోయే విషయాలకు పాత్రపరికగా జవహర్‌లాల్ జీవితానికి వెలుకనున్న నేపథ్యాన్ని తెలుసుకోవటం అవసరం. కొంతవరకు విలాసజీవితానికి అవకాశాలున్న మహా దేశభక్తుడు మోతీలాల్ నెహ్రూ కుమారుడు జవహరులాల్. జవహరులాల్ ఆధునిక నాగరికతలో ఝుంటంజచేసిన ఇంగ్లాండులో వుండి నేచురల్ సైన్సెస్ లో ట్రిపాస్. బారిష్టరుకోర్సు చదివి పుర్తిచ్చుకుని తిరిగి వచ్చారు. ప్రతిభావంతుడైన విద్యార్థిగా చదివినందుకు జవహర్‌లాల్ అభినందనలు, అంచాట్లను కొంత వరకు ప్రభావితం చేయడం సహజం. జవహర్‌లాల్ అనేకపరుడు. తేలికగా స్పందించగల స్వభావం. పరిస్థితులన్నిటి సంయుక్త ప్రభావం వల్లనే నెహ్రూజీ ప్రకృతిని జాచి అనందం పొందడాన్ని, సారస్వతాధ్యయనంలో గణనీయమైన ప్రవేశాన్ని ఏర్పరచుకోవడాన్ని, అందమైన వస్తువుల్ని, మొక్కలను, పువ్వులను: చిత్రలేఖనాలను: నృత్య సంగీతాలను చూచి, అనుభవించి ఆనందించడాన్ని అలవర్చుకున్నారు.

ఆయన రచనలు కంఠాంతం ప్రమాణికాలు, సర్వజన పాఠ్యగ్రంథాలు కాదగినవి: ఆయన భాషకుడు. అలోచనాశీలి. ప్రజాస్వామ్యంతో నిండిన విశాల హృదయుడు. స్వతంత్ర భారతంలో ఎర్ర గులాబీ నువ్వని కోటులో కన్పించిన జవహర్‌లాల్ బహుఆకుడు. అసలు ఎర్రగులాబీ లేని జవహర్. మాట్లాడు మంచి, కోరని జవహర్. ఎన్నడూ మనకు కన్పించలేదనే చెప్పారి. ప్రజా సంక్షేమం కొరకు, మేధాశక్తికి అనుబంధాత నేర్పర్చేందుకు నెహ్రూజీ రాజకీయ రంగంలో కదిలాడు. ప్రవర్తించాడు, చర్యలు తీసుకున్నారు.

మనసును కదిపి, మెదడుకు పదునెక్కించి, స్వీయ ప్రయోజనానికి, సంఘసంక్షేమానికి కార్య రంగంలోకి పురికింది, సుఫలితాసాధనను చేయించగం వ్రాత. సుమధుర మనోరంజన నేర్పరచగల రచన, ప్రజలో పరమేశ్వరుడని, పరమేశ్వర భావంతో ప్రజను చూసించగం భక్తి, భావం' రచనా ప్రకటన మాత్రమే వానిగల సారస్వత మౌతుంది.

సంతుష్టికి మార్గము

మనస్సు ఆనందానుభూతి పొందడానికి, సంతుష్టికి. ఆర్థికలోపరాహిత్యంత అవసరము. పదిరూపాయలున్న పదికాయలు పన్నుం చెల్లింపుకుపోతే, కొనుగోలు శక్తిదాగా తగ్గిపోయి, వినియోగం సంతృప్తి, సంతోషము, సంక్షేమము అడుగంటుతాయి. దాదాపయ జీవితం నిర్మాణాత్మక దృష్టినివ్వలేదు, ఇందువల్ల మంచిరచనేకాదు. అసలు రచనే సాగడం అసాధ్యం. అయితే ఆర్థికబంలేనివాడు అసలురచనే చేయలేడని చెప్పము. దీనిబర్థరు కష్టాలను చుస్తు నియలుచేసి అర్థయుక్తమైన రచనలు చేసిన కార్యాణాలున్నాయి. బమ్మెర పోతన మాత్య మహాకవి ఇండుకు గొప్పనిదర్శనము. శ్రీనాథుడు ప్రజా సంక్షేమయుక్తమైన రచనలు చేయకపోయినా, సంతప్తాంతరంగుడై అనేక విషయాలపై మనోరంజకమైన మధుర కవితలు చేయగల్గాడు. రచయితకు ఆర్థికస్తోమను అవసరమేగాని, ధనార్జనకు మాత్రమే రచన చేయు వ్యక్తి పెచ్చుగాచెత్తరచనలనేచేస్తాడు. ఆశయ సాధనాదీక్షలో రచన సాధించగం ధర్మము. జవహరులాల్‌కు ఇంటపున్నా, బయటపున్నా, ధర్మనిర్వహణలో పున్నా, కార్యరంగంలో పున్నా సంతుష్టికి లోటులేకుండా పరిస్థితులు ఎదుకాలేదు. కారాగార జీవితంలో కూడా ఆయన హృదయము దాదాపిడితమైనట్లు చెప్పదానికీవీలుకలుగచేయని పరిస్థితులు సౌకర్యాలు అయనకు సమకూరినవి. అందువల్లనే ఆయనఉత్కృష్టమైన రచనలు చేశాగల్గాడు.

నెహ్రూజీ ధనాత్మక (పాజిటివ్) ఊహాశక్తిగల మేధావి, ముందు వెనుకల్ని, లోపపాడల్ని తెలుసుకోగల ఆలోచకుడు, రచయితల రెట్టి రాజకీయ, ఆర్థిక సౌకర్యాలు కావలెనో అయనెరుగుడుడు. భారత రాజ్యాంగం ఆలోచన, రచన, వాక్ స్వాతంత్రాలనే గాక, స్వేచ్ఛా సంచార హక్కును సమతమిచ్చింది. జవహర్‌లాల్ దేశం దురవస్థవరాక్షు మరణించాడు గాని, అయన వుండి వుంటే రచయితలకు, వక్తలకు కావలసిన సర్వసదుపాయాలు యిచ్చి వుండేవాడు. జవహర్‌లాల్ లేనిలోటు తీరడంకష్టం.

కర్తలమోసం :

భారతదేశ రచయితల్లో నూటికి తొంబది తొమ్మిది మందికి తగిన ఆర్థిక స్తోమత లేదు. అసలే ప్రతిపలమివ్వకుండా ఎగబోతేసే పుస్తక ప్రచురణ సంస్థలు చండిగా వున్నాయి. కొన్ని ప్రచురణ సంస్థలు వ్రాతప్రతులు తీసుకుని ప్రచురించకుండా దాచివేసి, డబ్బు చెప్పకుండా మిన్నకుండి, అదే వ్రతిని మరొకరి పేరునో, తమ పేరులో కలిపో, లేక ఆ వ్రాతప్రతిని రహదారులోకి మార్చుకునో ప్రచురిస్తున్నాడు ఇటువంటి ప్రచురణకర్తలు ధీర్లే అది పట్టణాల్లో వుండి మోసం చేస్తున్నారు.

పెట్టుబడిదారీ ప్రచురణ సంస్థలు, రచయితలు అర్థరహితలో లంచాలు గుప్పి, వాళ్ల యిష్టమొచ్చినట్లు, ఆర్థిక దోపిడి, అన్యాయం చేస్తున్నారు. దేశంలో రాజకీయ పరిస్థితులు మారితే ఈ దుర్మార్గులైన ప్రచురణకర్తలు బ్రతుకు బయట పడుతుంది.

జరగవలసిన విషయంలో కొద్దామ. రాజీవ్‌గాంధి మన ప్రధానమంత్రి. అప్రతిహత మేధావి మోతీలాల్ నెహ్రూకు మునిమనుమడు. విశ్వశాంతి దూత. ప్రగతి ప్రజాస్వామ్యవాది, మహాదేశ భక్తుడు జవహర్‌లాల్‌కు మనుమడు. మహాకార్య శూరుడు అందిరాగాంధి కుమారుడు. ప్రధానిగా నేడు సర్వశక్తి సంపన్నుడు. కనుక రాజీవ్ తలుచుకుంటే జరుగుతేముంది ? భాగ్రగ్రస్తులైన భారతీయ రచయితలపై నున్న పన్నుం భారాన్ని బడ్జెట్‌లో లేకుండా చేయడానికి రాజీవ్‌కు అభ్యంతర మేమిటి ? ఆటంకమెందుకుంటారు ?

రచయితలోని సులక్షణాలు : ఉపయోగిత :

రచయిత దేశభక్తుడు కూడ. ప్రజాస్వామ్యవాది. సంఘ సంక్షేమ దృక్పథశీల. రచయిత బాగుంటే దేశం బాగుంటుంది. అందువేత రచయితకు బాధర బందీలు లేకుండా, స్వేచ్ఛగా, సుఖంగా; స్థిమితంగా; శక్తివంతంగా బ్రతకనివ్వండి.

రచయితకు ఇంటిపన్ను, వృత్తిపన్ను: ఆదాయపు పన్ను, ఆస్తిపన్ను లేకుండా చెయ్యండి. పైగా అట్టి ఆదాయం భారత దేశంలోనే వుంటుంది గాని, పరాయి దేశాలకు పారిపోదు. ఇకపోతే బుచేం జీవనం గడిపే రచయితల నుండి ఇంటిపన్ను, వృత్తిపన్ను వసూలుచేసి మేధాశక్తిపై చెప్పతీసి, సృజనాత్మక రచనా యంత్రాగాన్ని భగ్నం చేస్తే దేశానికి లాభం కల్గుతుందని ఎవరనగలరు.

రచయితకు ఆర్థికబాధ లేకుండే వివిధ విషయ సంబంధిత శాఖలో ఉత్తమస్థాయి సాహిత్యము మెండుగా లభ్యంకాగలదు.

ఇంటిపన్ను, వృత్తిపన్ను వసూలు చేసేది పంచాయితీలు, మునిసిపాలిటీలు. వీటి కార్యనిర్వహణ పైనాలు హేమ భాజకములుగా వున్నవి, ఆదాయదుర్వినియోగం చేసే వారికి పన్ను విధింపు వసూలుహక్కుయివ్వటం అనాగరికము, అవినీతి ముక్తము. కాబట్టి వెంటనే, ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి కేంద్ర,రాష్ట్ర స్థానిక పాలన (పంచాయితీ మునిసిపాలిటీ, కార్పోరేషన్) బడ్జెట్‌ల ద్వారా రచయితలపై పన్నులు విధించ బడకుండా వుండేటట్లుగా శాసనం చేయవలెనని అర్థన.

రచయితంపై పన్నుంభారం లేకపోతే మరొక లాభంవున్నది. విదేశ భాషల్లో (ఆంగ్లం మొదలైనవి). ఇతర దేశాల్లో కొందరైన వదిపే మన జాతీయభాష (హిందీ మొదలైనవి)ల్లో ఉత్తమ సాహిత్యం, బహుమతులంగానే గాక, రాజ్యాత్మకంగాను, సాంఘ్యకంగాను కూడా ఎక్కువగా వెలుగులోకి వస్తుంది. భారతీయ సాహిత్యం విదేశాలలో అమ్ముడుపోతే మనకు విదేశ హారకద్రవ్యం పుష్కలంగా లభ్యమై, వ్యాపార సంతులన మేర్పడదమేగాక, విదేశీవ్యాపార చెల్లింపుం శేషము మనకు వ్యయంకేరం కాకపోవడమేగాని, హెచ్చుగా అనుకూలము కారణముగాని జరుగుతుంది.

రచయితలలోని పరిశోధకులకు యూనివర్సిటీగ్రాంట్సు కమిషన్ ద్వారా ప్రభుత్వం ఆర్థికగ్రాంట్లు ప్రచురణకు ఆర్థికసహాయం యివ్వడం అత్యవసరం

-ప్రొ॥ బి. ఆర్. కె. రావు

[గత సంచిక తరువాయి]

16 "అవును మిస్టర్ బుజ్జిబాబూ !.. మా చెలికి నేనంటే, నాకు మా చెలంటే ప్రాణం. కానీ అతను పేదవాడని మా వాళ్ళకి అంతగా ఇష్టంలేదు. మా దూరపు బంధువుల్ల్యాయి ఓ కోటీశ్వరుడుంటే అతగాడ్ని నేను ప్రేమించాలట !.. చూశారా ఎంత అన్యాయమో !" దీనంగా అంది వనజ.

"అవును ! అన్యాయమే !" నీరసంగా అన్నాడు బుజ్జిబాబు.

"చూశారా ! మీరూ నాలాగే అనుకుంటున్నారు. అందుకే మీకు నాకు బాగా నచ్చాడు. అలా చూస్తారేమిటి ? నమ్మబుద్ధి కావటంలేదు కదూ ?"

"నిజం బుజ్జిబాబూ!... మిమ్మల్ని చూస్తున్నా. మీ అమాయకమైన మాటలు వింటున్న నాకు మీలాంటి అన్నయ్య వుంటే ఎంత బావుంటు ! అనిపిస్తుంది. అందుకే మీతో అంత పరిచయం లేకపోయినా ఇలా వచ్చాను. ఈసారి మా చెలిని తీసుకొచ్చి పరిచయం చేస్తాను చూడండి !..." గంగలా మాట్లాడేస్తోంది వనజ.

కాఫీ తెచ్చాడు బేరర్.

కాఫీ తాగుతూ "అదేమిటి అలా అయిపోయారు ?" అంది వనజ.

"అబ్బే ! ఏంలేదు... ఇంతకీ మీవాళ్ళు మీ పెళ్ళికి ఒప్పుకున్నారా ?"

"ఎందుకొప్పుకోరూ ?... పెళ్ళంటూ చేసుకుంటే బావనే చేసుకుంటాను. లేకపోతే జీవితంలో పెళ్ళే చేసుకోను అంటూ శపథం చేశాను. అంతే మావాళ్లు అన్నాటు పెట్టేశారు. రేపు మార్చిలోనే నా పెళ్ళి. మీరు తప్పకుండా రావాలి !" నవ్వుతూ అంది వనజ.

బుజ్జిబాబు మొహం మరింత పాలిపోయింది.

★

బుజ్జిబాబు ప్రేమసంగతి విన్న మిత్రులు ఆరోచనలో పడ్డారు.

"నా ప్రేమలో ఏదైనా ఫాల్ట్ వుందా ?" అన్నాడు బుజ్జిబాబు.

"ప్రేమలో కాదు... ప్రేమించే ప్రయత్నంలో !" సరిచేశాడు రవీంద్ర.

"లేదు. కానీ నీ లక్కే వున్నట్టు లేదు !" ఏదో ఆలోచిస్తూ అన్నాడు సాగర్.

"అయితే ఏం చేద్దాంరా ?" దిగులుగా అన్నాడు బుజ్జిబాబు. వుండు అన్నట్టు సైగచేశాడు సాగర్.

రెండు నిమిషాల మౌనం తర్వాత.

"ఒకటా చేస్తే ?" అన్నాడు.

"చెప్పు !"

"మళ్ళీ ప్రేమించెయ్యి !"

"బానేవుంది... కానీ... ఎవర్ని ప్రేమించడం ?"

"ప్రేమించాలంటే అమ్మాయిల్లే కరువయ్యారా ? ఓ నాలుగురోజులపాటు కాలేజికి నామం పెట్టేసి ఊరికెళ్ళు. అక్కడ కావల్సినంతమంది అమ్మాయిలు !"

"ఇక్కడ ఊరు ఎక్కడుందిరా ?" విసుక్కున్నాడు బుజ్జిబాబు.

"ఓ ! ఈ హైదరాబాద్‌లో ఊరు లేదుకదూ ?... పోనీ ఓ పని చెయ్యి మహేష్‌సాగర్ దగ్గరికి వెళ్ళు !"

"మహేష్‌సాగర్‌కా ?"

"ఏం ఇష్టంలేదా... ఆ... పోనీ... ఇందిరాపార్క్ కెళ్ళకూడదూ... అక్కడ అందమైన అమ్మాయిలు కోకొల్లలు !..."

"ఆ ! నిజమే !... వెళ్ళా ?" ఉత్సాహంగా అన్నాడు బుజ్జిబాబు.

"ప్రేమించెయ్యి !"

"అదే. ఎలాగూ అని ?... అసలు మీన్ ప్రేమించడానికి ముందు సంధాన ఎలా ప్రారంభించాలి అని !"

అష్టమడికి గీతోపదేశం చేస్తున్న శ్రీకృష్ణపరమాత్మల్లా పోజుపెట్టి అంతా వివరించాడు సాగర్.

(శేషం వుంది)

నిత్యభారతం

తమిళనాడు స్పీకరు !
తంబి పాండియన్ గారు
తన్నులాటకు మూలమైనారు
తంత్రాలు నడుపుతున్నారు !

అసెంబ్లీ రద్దుతో !
అయ్యగారివని భారి
అమ్మగారి చలువతో
ఆడుతారా వైకుంఠపాళి !

ప్రజల తీర్పుముందు
ప్రతివారూ నిలబడవలసిందే
ప్రజల మన్న నుంటే
ప్రతివారూ తలపడ వలసిందే !

-శ్రీరమేశ

ఉత్తరకాండ

యామినీల వద్దువాభ్యాసు

సర్గ 34

తస్య తద్వచనం శ్రుత్వా
రాజ్ఞో దీనస్య నారదః 7
—: చేష్టాసు విసు :—
ప్రత్యువాచ శుభం వాక్యం
ఋషీణాం సన్నిధౌ స్వయమ్
దీనంగా రాముడు చెప్పినదంతా విని నారదుడు ఋషులసందర్శి చూసి మంచి మాటగా అన్నాడు.

శృణు రాజన్ ! యథాకాలే
ప్రాప్తో వాంఛ్య సంక్షయః 8
శ్రుత్వాచ కర్తవ్యం రాజన్ !
కురుష్వ రఘునందన !
రామా ! ఆ బ్రాహ్మణ బాలుడు నడ జరిగిన అకాలమృత్యు విషయంచెప్తాను విను. తరువాత కర్తవ్యం ఏమిటో ఆలోచించి చెయ్యి !

పురా కృతయుగే రాజన్ !
బ్రాహ్మణానై తపస్వినః 9
అబ్రాహ్మణ స్తదా రాజన్ !
న తపస్వీ కథంచన
తస్మిన్ యుగే ప్రజ్వలితే
బ్రహ్మ భూతేష్వనాదృతే 10
కృతయుగమందుబ్రాహ్మణులు తపస్సు చేసేవారు. ఏ పరిస్థితిలోనూ ఏనాడూ బ్రాహ్మణుడు (బ్రాహ్మణేతరుడు) తపస్సు చేసినవాడు లేడు.

అమృత్యవశ్చదా సర్వే
జజ్ఞిరే దీర్ఘదర్శినః
ఆ యుగం బ్రహ్మ తేజస్సుతో ప్రకాశించేది. అజ్ఞానం మొదలైన దోషాలు ఆ యుగమందు కలిగినైనా లేవు. అలాటి కృతయుగమందు అకాల మరణం పేరే వినిపించేది కాదు. జనులంతా దీర్ఘదృష్టి కలవారై చిరంజీవులై ఉండేవారు.

తతస్త్రేతాయుగం నామ
మానవానాం వపుష్మతామ్ 11
క్షత్రియా యత్రజాయంతే
పూర్వేణ తపసాన్వితాః
వీర్యేణ తపసాచైవ
తే ఉదరః పూర్వజన్మని
మానవాయే మహాత్మాన
స్త్రేతాత్రేతా యుగే యుగే 12
తరువాతి యుగం త్రేతాయుగం. ఆ యుగమందు క్షత్రియులు తపస్సు చెయ్యడం కద్దు. తొలిజన్మలో వారు బలానికి తపోబలానికి ప్రసిద్ధులై ఉండేవారు. ఆ శక్తి మరిజన్మలో వారికి సంక్రమించేదన్నమాట. ఆ యుగమందరి మానవులు ఆత్మజ్ఞానులుగా పేరు పొందినవారు.

(సశేషం)

లేఖలు

అమోద నిరాకరణ

అయ్యా, నా మనుమరాలు, అయిలా పల్లవి, 1985-86 విద్యా సంవత్సరములో వైట్లే మిక్సిడ్ హైస్కూలు, విజయవాడ-1లో 10వ తరగతి చదువుతూ స్కూలుఫస్టు వచ్చినది.

ఆ అమ్మాయికి డైరెక్టరు అఫ్ హైయ్యర్‌ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ హైదరాబాదువారి ప్రొసీడింగ్ నంబరు ఆర్.సి. 2058/ఎన్ 8-3/87 అఫ్ 12-11-87అనుసరించి రెండుగుణ్ణాల పారితోషికంస్కాలర్‌షిప్ రు750/- చొప్పున, డి. ఇ. ఓ., మచిలీపట్నం వారిచే కొంచెం సంతకము చేయించి స్కూలు యాజమాన్యము విజయవాడ సబ్ ట్రెజరీ వారికి సమర్పించగా, వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డి.ఓ. ఉత్తరము నంబరు 51541/87-వి1, తేదీ 21-12-87 అనుసరించి అమోదించ నిరాకరించినారు.

కాబట్టి ప్రభుత్వము వారిపై నిబంధనలను సడలించి మా అమ్మాయికి యిచ్చిన పారితోషిక ద్రవ్యమును యిప్పించగలందుకు ప్రభుత్వమును వేడుకొనుచున్నాను.

అయిలా సుబ్బయ్య, 599/ఏ, ఆర్.ఇ., క్వార్టర్స్, విజయవాడ - 1.

గమనిక

29-1-88 న ప్రచురించబడిన ఉత్తరకాండలో పొరపాటున 72 వ సర్గలోని 4 వ శ్లోకం పడలేదు. పాఠకుల సౌకర్యంకోసం దానిని ఇప్పుడు ప్రకటిస్తున్నాము.

భగవన్ ప్రేష్ఠ మిత్యాహ
రాఘవం రఘునందనం
త్వయానుష్ఠాయమేవేదం
సర్వాధి స్సంవిత ప్రభో !

ఈ అంశంలో తలెత్తిన అసౌకర్యానికి చింతిస్తున్నాము. -సర్వి

చిత్రంగా లేదూ !

ఈ బొమ్మలో కనిపిస్తున్న అమ్మాయిపేరు బిస్కోటీయిక్ స్లేమిస్‌ఫెల్ట్ ! "ఈమెపేరుతెలియనివారు హేంబర్గ్‌లో ఉండరంటే వివరికయినా ఆశ్చర్యం వేస్తుంది. మధ్యవయస్కురాలైన మిస్‌ఫెల్ట్ వాస్తవానికి న్యాయవాది. కాని ప్రస్తుతం ఈమెలూబెక్ జైలులో ఉంది. మాదక ద్రవ్యాలను లక్రమంగా చేరవేయడం, మారణ ఆయుధాలనుపొందుతనంగా అందించడం - ఈ మెపై బనాయించబడిన నేరాలలో అతిముఖ్యమైనవి. పోతే హేంబర్గ్‌లో కలవరం పుట్టించిన కొన్ని హత్యల వెనుక ఈమె ప్రమేయం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఉన్నట్లు పోలీసులు అనుమాన పడుతున్నారు.

ఈవిడపై విచారణ జరగవలసి ఉంది కాని ప్రస్తుతం మానసికంగా ఈవిడ స్థితి బాగా లేనందున విచారణనువాయిదావేసారట ! ఒక వేళవిచారణమొదలైనా వాస్తవాలు తెలిసిన సాక్షులెవరూ లేరట. కొందరు చంపబడగా, మరికొందరు వారిని వారే చంపుకొన్నారట !

హేంబర్గ్ చరిత్రలోనే ఇటువంటి సంఘటన ఇంతవరకూ లేదట. మిస్‌ఫెల్ట్‌ను ఎవరన్నా చంపగలరేమో అన్న అనుమానం కొద్దీ ఆమెకు భారీరక్షణఏర్పాట్లు చేసి ఉన్నారట.

తమాషా ఏమిటంటే మతిస్థిమితంగా లేని ఈ ఆడలాయరు సుండ్రటి ప్లాస్టిక్ సూదులతో జైలులోనే స్వెట్టర్‌లువగెయిరాలు అల్లుతోందట !

-నేసర

దూరదర్శనం

లత

జిందగి-అమృతా ప్రీతమ్

సూరజ్ అనే జర్నలిస్టు తండ్రికి బాగాలేదని టెలిగ్రాం వచ్చింది. అతను రైలెక్కి వెళ్ళిపోతాడు. ఇంతకుమించి ఈ వారం కథ జరగలేదు. సస్పెన్సు కొనే రైలాగులూ లేవు.

మంగళవారంనాడు – రాపూరి కథ ద్వాజగారు గజ్జెం మల్లారెడ్డిగారు కథ గురించి నవంగురించి చర్చించారు.

ఒకతల్లి వర్షంనుంచి తన బిడ్డను తప్పించటానికి బిడ్డపైన తను పడుకుంటుంది కాని వర్షం కన్నతల్లి కన్నీటితో బిడ్డ తడిసి పోయినాడట. ఇది పాశ్చాత్యులు కూడా ముచ్చటపడి పోయిన కథ అన్నాడు భరద్వాజగారు. అంత బాగుందా ఆ కథ? ఎంతహాలిదైనా.

నవల గురించి త్రిపురనేని సుబ్బారావుగారు తెలుగు నవంగురించిమాట్లాడకుండా శరత్-ప్రేమచంద్‌ల గురించే బాగాడు గురించీ మాట్లాడారు. బంకిచంద్రజీ గురించీ చెప్పారు గీతాంజలి భాలా భాషల్లోకి అనువదింపబడిందన్నారు. ఇది భారతీయ సాహిత్యం మీద చర్చకాదుగదా? తెలుగు సాహిత్యం గురించి అని పొరబడ్డాను. ఇతర భాషా సాహిత్యాల ప్రభావం తెలుగుమీద అనే వట్టెట్టు అయి ఉంటుంది. ఎనౌన్స్‌మెంటు కరెంటు లేక వినలేదు క్షమించాలి.

నవభావనుంచిశరత్ భాషల్లోకివెళ్ళిన నవలల గురించి చెబుతూ కొందరిపేర్లు చెప్పారు పెద్దవారయినారు వీరంతా. మల్లారెడ్డిగారు ప్రాంతీయ భావల్ని అధిగమించాలి అని చెప్పారు. అలాగే నేను అలా వ్రాశాను సుబ్బారావుగారు తెలుగులో చదవక పోయినా కన్నడంలో వయినా చదివుంటారు. శరత్‌బాబు ఆలేఖ్య అనే అపంపూర్తి నవల నేను తెలుగులో పూర్తి చేశాను అది బెంగాలీలోకి వెళ్ళింది. అది కూడా చదివే వుంటారు మల్లారెడ్డిగారు.

సుప్రభాతం

రమ కూతురయిన అమెరికా అమ్మాయి తిరపతిలో ఉన్న వింక బావని ప్రేమిస్తుంది. మరి ఇక్కడ కూడా ఏవో కొన్ని అభ్యంతరాల్ని గురించి రమతల్లి అల్లాడిపోవాడిస్తుంది. ఈనాటకం ఒకమారిగా ఉంది.

ఇందులో పెంపోస్తంభించింది, ఇహ విసుగుప్రారంభమయింది. మురళీ మోహన్ నటన మాత్రం బాగుంది. ఈ వారం రావికొండంరావు దంపతులు రాలేదు కాస్తరిలీఫ్‌గా ఉంది. భార్యాభర్తలు అంతఘోరంగా పోట్లాడు కుంటుంటే అంతఘోరంగా పోట్లాడు కుంటుంటే హాస్యం అనుకోవడం పొరపాటు.

బంగారు చిలక

బంగారుచిలక బావలకి- ఇద్దరూ ముగ్గురూ స్నేహితురాళ్ళని ఏరికి అల్లరి పెట్టడంటుంది. ఆ పెదవసీసు అయిన తరువాత బాబాయిగా ఉన్న చుట్టం పురి పేచంతో ఆమె గదిచుట్టూ తిరుగుతాడు. కారణం?

ఆ రచయితకి దర్శకుడికీ తెలియాలి అంత చెత్త ఒకచోట పోగుచేసి టి.వి. వారు ప్రేక్షకులని హింసిస్తున్నారు. టి. వి. కంపెనీలు రివాళా తీస్తాయి ఇలాంటి నాటకాలు వేస్తే.

ఆకాశగంగ – రచన కమలేశ్వర్

ఈ కమలేశ్వర్ హిందీలో ఓ మాదిరి. నవలా రచయిత. అలాగే ఉంది కథ కూడా ఆకాశగంగ ఒక గెస్ట్ హౌస్ దాని మేనేజర్ లాల్ కొంచెం కన్నింగ్ పెలో అక్కడ మోడర్ వృత్తిలో ఉంటే ఆడపిల్లలు ఉన్నారు. అందులో ఒకమ్మాయిని ప్రేమించిన వారు అందులో గగని తీసుకుంటాడు. మేనేజరు అతని గదిలో మైకు అమరుస్తాడు తాళంవడి హీరో బయటకి రాలేకపోతాడు. మేనేజరు వచ్చితీసేవరకి హీరోయిన్ బయటికి పోయింది. మొదటి భాగమే ఏడ్చినట్లుంది. టెక్నికల్‌గా బాగా ఉన్నాగాని హిందీ వాళ్ళ కథ దరిద్రులు ఏం చేస్తాం.

అప్నే పరాయే

రచన, స్క్రీన్‌ప్లే దంజీత్‌సింగ్. డైరెక్టర్ అవినాష్ పాటక్.

ఈ వ్యాపార సీరియల్‌లో గోవిందరామ్ అనే మేనేజర్‌ని యాక్సిడెంట్ చేయిస్తాడు. స్వర్గీయ గుప్తా తాలూకు ప్రస్తుత భార్య పెద్దకొడుకు. తరువాత పోలీసులు ఆ లారీనెంబరుని పట్టుకుంటాడు. గోవిందరామ్ కాపాడబడుతూ అవీతీసి అతన్ని విడిచి టాక్సీకోసం వెళ్ళేట్లు చేసి అతనిమీద లారీకాబోలు తోల్తాడు. మొండిప్రాణం గోవిందరామ్ బ్రతుకుతాడు- ఇంతవరకూ అదీ కథ.

కఫన్ ప్రేమ్‌చంద్ కథ ఇది

కిందటివారం ఇంకావుంది, అనుకొన్నాను. ఎకౌన్ట్లు ఏమీ చెప్పకపోవటంవల్ల నేను తరువాత కథ చెప్పాను.

సోమరిపోతుల్ని పోషించిన కోడలు చనిపోయింది. శవవస్త్రం కోసం గ్రామస్తులు డబ్బులు యిచ్చారు. అది కిందటివారం కథ ఈ వారం అయిదు రూపాయల వరకూ చందాలు దండి ప్రతి బట్టంకొట్టుకి తిరిగి ఏగూడా బాగా లేదని కల్లుపాకలో నీసాలు కొనుక్కుని మిగతా రెండు రూపాయలకూ తిండి పదార్థాలు కొనితిని నిద్రపోతారు. నుమారు వందేళ్ళ కిందట కథ అయి వుండాలి. ఆరోజుల్లో అయిదు రూపాయలు చాలా ఎక్కువ. ఇది మధూ మీసూల కథ. ప్రేమచంద్ వ్రాసిన రత్నాలలో ఇది ఒకరత్నం. *

శ్రీ చరిత చిత్ర "మన్మథ సామ్రాజ్యం"లో రఘు, పద్మలత

'మన్మథ సామ్రాజ్యం' పాటల ప్రదర్శన!

నిర్మాతగా పరిశ్రమకు, ప్రేక్షకులకు చిరపరిచితుడైన తమ్మారెడ్డి భరద్వాజ దర్శకుడుగా మారి శ్రీ చరితచిత్ర పతాకంపై నిర్మిస్తున్న సరికొత్తతరహా కథాచిత్రం "మన్మథ సామ్రాజ్యం" లోని అరుపాటల్ని పాత్రధారులకు ప్రత్యేకంగా ప్రదర్శించారు. పేరుకు చిన్నచిత్రం అయినా ఏ విషయంలోనూ కాంప్రమైజ్ అవకుండా చిత్రాన్ని తీసారని... పాటలు చూసిన తర్వాత ఎవరికైనా అనిపిస్తుంది- "ఎప్పిలహరీ" వంటి కాస్టలీ మ్యూజిక్ డైరెక్టర్ సమకూర్చిన వెరైటీ బాణీంతో... ఈ చిత్రంలోని అరుపాటలూ దేనికదే ఓ ప్రత్యేకతను సంతరించుకొన్నాయి. సాంగ్స్ షేకింగ్‌లో ఎంతో వెరైటీ కనిపించింది. సీ-సీ- గుండెలో, సీసీ అందరో... అంటూ రఘు-కిన్నెర పాడే పాట, "అగలేనురా ఏగలేనురా" అంటూ రఘు, అభినయ, కిన్నెర, శ్రీదుర్గలు పాడుకునే పాట, లవ్ ఈజ్ రైస్, రైస్ ఈజ్ లవ్ అంటూ రఘు, శ్రీదుర్గ పాడే పాట... ఈ మూడు పాటలూ యూత్‌ని విశేషంగా ఆకట్టుకుంటాయి. నిర్మాతగా ఉన్నపుడే కొత్త వాళ్ళను ఎంకరేజ్ చేస్తూ, ప్రతి చిత్రంలోనూ ఏదోఒక కొత్తదనాన్ని చూపించడానికి ప్రయత్నాలు చేస్తూ విజయాలు సాధించిన తమ్మారెడ్డి భరద్వాజ దర్శకుడిగా "మన్మథ సామ్రాజ్యం" చిత్రంలో ప్రేక్షకుల ఆదరాభిమానాన్ని అందుకోవడం ఖాయం. "రాగరీల" చిత్రంతో ప్రేక్షకులకు పరిచయంఅయిన యువ కథానాయకుడు రఘు ఈ మన్మథ సామ్రాజ్యానికి నాయకుడు కాగా అభినయ, పద్మలత, కిన్నెర, శ్రీదుర్గ నాయికలు. వేణు, వీరభద్రరావు, రమణమూర్తి ఈశ్వరరావు, రాళ్ళపల్లి ఇతర ముఖ్య పాత్రలు పరించారు. విప్లవవీర చివరి వారంలోనిడుదలచేయడానికి సన్నాహాలు చేస్తున్న ఈ చిత్రానికి రాజా, తొన్న విత్తుల, ఎప్పిలహరి, లోకే, మురళీ రామయ్య, అప్పారావు, బాలు, కళ, సతీష్, సుధాకరరెడ్డి, కె. శ్రీనివాసరావు, వి. రాజేంద్రప్రసాద్ సాంకేతిక గాయకులు నిర్వహిస్తున్నారు. నిర్మాత: ఎస్. వెంకటేశ్వరరావు, స్క్రీన్‌ప్లే దర్శకత్వం: తమ్మారెడ్డి.

—బి. ఎ. రాజు

సినిమా వార్తలు

శరత్‌బాబు, అర్జున్‌ల చదరంగం

జీవితం అనే చదరంగంలో పావు అనబడే మనిషి... బాల్యం, యవ్వనం, వివాహం అనే గడులు దాటి..." అంటూ వేదాంతం చెప్తున్న శరత్‌బాబు వార్ధాటికి అమాంతం అడ్డువస్తాడు ఇంకా యవ్వనం దాటని అర్జున్. చేతులు కలిపి ఆవార్ధాటిని అడ్డుకోవాలని ఆ యువనాయకుడి ప్రయత్నం.

కలిసిన చేతులు అర్జున్ దూకుడిని ఆపాయి.

"మా డు మైడియర్ అర్జున్! వచ్చే నెలలో పెళ్ళికాబోతున్నవాడివి, నా సుత్తే భరించలేని వాడివి, రేపు నీ అర్ధాంగి బరువు బాధ్యతలను ఎలా మోయగలవో" అంటున్న శరత్‌బాబు నవ్వుల బాణాలు అర్జునుణ్ణి తాకాయి

శ్రీ కృష్ణప్రసన్న ఎంటర్ ప్రైజెస్ కె మురళీమోహనరావు దర్శకత్వంలో నిర్మిస్తున్న "చట్టంతో చదరంగం" షూటింగ్‌లో విరామసమయపు సందడి ఇది

— కె. ఉమామహేశ్వరరావు

వైస్-ఛైర్మన్‌కు, మున్సిపల్ ఇంజనీరుకు వాగ్యుద్ధం

మిర్యాలగూడ ఫిబ్రవరి 5 : మిర్యాలగూడ పట్టణంలో ఇంజనీరింగ్ పనుల నిర్వహణలో మున్సిపల్ ఇంజనీర్ పని విధానం సంతృప్తికరంగా లేదని స్థానిక మున్సిపల్ వైస్-ఛైర్మన్ శ్రీజాంకంటి రంగారెడ్డి వ్యాఖ్యానం చేయటంతో, వెంటనే మున్సిపల్ ఇంజనీరు శ్రీ పార్థసారథి తోక్యం చేసుకుంటూ లెక్చర్ యివ్వవద్దని. నేనూ లెక్చర్ ఇవ్వగలనని అనటంతో వైస్-ఛైర్మన్‌కు, మున్సిపల్ ఇంజనీర్‌కు వాగ్యుద్ధం జరిగింది. జనవరి 28న స్థానిక మున్సిపల్ సమావేశములో వైస్-ఛైర్మన్ శ్రీ రంగారెడ్డి ప్రసంగిస్తూ పట్టణంలో నుమారు 15 లక్షం రూపాయలవ్యయంలో పనులు చేపట్టారని అవి ఎలా ఎక్కడ జరుగుతున్నాయనేది అర్థం కావటంలేదని, లక్షల పనులకు ఇంజనీర్ న్యాయం చేకూర్చటం లేదని ఆరోపించారు.

ఇంజనీర్ దాదాపాయరంగా వ్యవహరించటం లేదని ఆయన ఆరోపించటంతో ఆవేశంచెందిన ఇంజనీర్ లెక్చర్ ఇవ్వవద్దని చెప్పటంతో సుమారు అరగంటసేపు గలాభాజరిగింది. పట్టణంలో నుమారు 16లక్షం రూపాయల వ్యయముతో చేపట్టినపనుల్లో ఇంజనీర్ అవకతవకలకు పాల్పడ్డారని ఒక పని విషయంలో 4వేల రూపాయలు లంచంగా తీసుకొన్నారని అవినీతిపరుడని కౌన్సిలర్ శ్రీ యస్.కె. లతీఫ్ ఆరోపించటంతో సమావేశం వేడెక్కింది. వైర్మన్ శ్రీ మంగ్రానాయక్, స్థానికశాసనసభ్యుడు శ్రీ తిడుండి లక్ష్మీనారాయణ శాంతపరిచారు. సమావేశాన్ని సాంప్రదాయబద్ధంగా సామరస్య పూర్వకంగా నిర్వహించాలని ఆ పేశవదాన్ని శ్రీ లక్ష్మీనారాయణ అన్నారు. ఒక ప్రజాప్రతినిధి ఆరోపణలు చేసినప్పుడు శాంతియుతంగా సమాధానమివ్వాలని. ఆ పేశవదాన్ని హేళనగా మాట్లాడగూడదని వైర్మన్ శ్రీ మంగ్రానాయక్ అన్నారు. పట్టణంలో చేపట్టిన పనులన్నిటిని పక్రమంగా నిర్వహించానని పనులన్నిటికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చెక్ మెజర్‌మెంట్ చేశారని ఇంజనీర్ పార్థసారథి వివరించారు. వైస్‌ఛైర్మన్ తనపైచేసే ఆరోపణల్లో అబద్ధాలాడుతున్నారని ఇంజనీర్ చెప్పటంతో వైస్ ఛైర్మన్ తిరిగి ఆవేశంతో తాను అబద్ధాలాడితే తన పదవికి రాజీనామా చేయగలనని వైస్‌ఛైర్మన్ శ్రీ రంగారెడ్డి అన్నారు.

పెరుగుతున్న పట్టణం జనాభాకు సరిపోను మరో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని సమావేశం ఏకగ్రీవముగా తీర్మానించింది. స్థానిక యన్.యస్.పి. క్యాంపు ఆవరణలో ఉన్న గ్రంథాలయం పట్టణ ప్రజలకు సరిపోవటం లేదని వెంటనే మరో గ్రంథాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థను కోరారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో విద్యుత్‌శాఖకు, పారిశుధ్యం శాఖకు సంబంధించిన తీర్మానాలు చేసినా ప్రయోజనం లేకుండా పోతుందని కౌన్సిలర్ శ్రీ సిహెచ్. రామాచారి అన్నారు. మున్సిపల్ సమావేశాలకు విద్యుత్ శాఖ ఇంజనీర్, మండల రెవిన్యూ అధికారి హాజరయ్యేటట్టు చూడాలని ఆయన కోరారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో విద్యుత్ స్థంభాలు, వీధిదీపాలు ఏర్పాటులోను, రేషన్‌కార్డులు, లేనివారికి కార్డులివ్వటంలో డాప్యూపవుతుందనీ, ఆ శాఖకుచెందిన అధికారులు సమావేశానికి హాజరయితే అవగతం కాగలదని ఆయన అన్నారు. 13 వ వార్డులో విద్యార్థి అదరణగాను 3 నెలల క్రితం డి. డి. కట్టిన సామాగ్రి రాలేదని కౌన్సిలర్ కె. అమృతం ఆరోపించారు. వచ్చే సమావేశంలోగా వార్డుల్లో విద్యుతీకరణ జరిగేందుకు చర్యలు గైకొనగలమని వైర్మన్ శ్రీ డి. మంగ్రా నాయక్ హామీ ఇచ్చారు.

మిర్యాలగూడ పట్టణానికి మాస్టర్ ప్లాన్‌ను ప్రభుత్వం ఆమోదించిందని, కమీషనర్ శ్రీ కె.రాజేశ్వర్ తెలిపారు. ప్లాన్ 21చదరపు 8మీ.ల వరకు విస్తరించి ఉన్నదని తెలిపారు. నుమారు100 అడుగుల నెడల్పు బైపాస్‌రోడ్డును రాంచంద్రగూడెం, రైల్వేస్టేషన్, సాగర్ రోడ్, ఈదుంగూడ, రామ్‌నగర్ బందరు, కాళ్ళగడ్డగుండా రోడ్డువేయటకు రూపొందించినట్టు ఆయన తెలిపారు.

మున్సిపల్‌నిధి కొంతమంది అక్రమంగా కుళాయికనెక్షన్లు తీసుకున్నారని వారినుండి నీటి పన్నులయిన వసూలు చేయాలని, కనెక్షన్ తీసివేయాలని కౌన్సిలర్ జనార్దన్ కోరారు. టి.డి.పి. కౌన్సిలరు శ్రీ యమ్.డి. ఖాజీమ్ వల్లికుళాయి నుండి అక్రమంగా ఇంటికి కనెక్షన్ తీసుకున్నారని శ్రీ ఎ. వీరారెడ్డి ఆరోపించగా, ఆయన ఖండించారు.

పట్టణంలోని హిందూ శ్మశాన వాటికను 40,000 రూపాయలతో అభివృద్ధి పరుస్తున్నామని వైర్మన్ శ్రీ మంగ్ర నాయక్ తెలిపారు. వాటికలో నీళ్ళ ట్యాంకులు, రెండు ప్లాట్‌ఫారాలు నిర్మించగలమని ఆయనఅన్నారు. పట్టణంలోని నల్లగొండ రోడ్డుపై ఉన్న ముస్లిమ్ శ్మశాన వాటికకు ఫెన్సింగ్ చేయాలని, చెత్తడెంరం తొలగించాలని కౌన్సిలర్ శ్రీ ఖాశీం కోరారు. పట్టణంలోని బంహీన వర్గాల వారికి 714 ఇళ్ళ నిర్మాణాన్ని సత్వరం చేపట్టాలని కౌన్సిలర్ శ్రీ సత్యనారాయణరెడ్డి కోరారు. తమ వార్డుల్లో పనులు చేయటంలేదని మహిళా కౌన్సిలర్లు శ్రీమతి జి. రంగమ్మ శ్రీమతి కసుంబ్రులు ఆరోపించారు.

మిర్యాలగూడ డిపోకు 23 కొత్త బస్సులు

మిర్యాలగూడ,ఫిబ్రవరి 5 : మిర్యాలగూడ డిపోకుకొత్తగా 23 ఆర్టినిబస్సులు వచ్చాయని డిపో మేనేజరు శ్రీ పి.వి. రామారావు తెలిపారు. మిర్యాలగూడ నుండి తెనాలికి, ఖమ్మం, నాగార్జున సాగర్‌కు, చిల్లేపల్లి తదితర ప్రాంతాలకు ఎక్స్‌ప్రెస్‌షటిల్ బస్సు సౌకర్యంకల్పించామని ఆయన తెలిపారు. డిపోకు 3 ఏరోడైనమిక్ బస్సులు వచ్చాయని ఇందులో డీలక్సు రైపు బస్సు ఏర్పాటు చేయగలమని ఆయన అన్నారు. త్వరలో మరో 60 బస్సులు డిపోకు రాగలవని ఆయన అన్నారు. ప్రయాణీకులు రద్దీ దృష్ట్యా బస్టాండ్ విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన అన్నారు. డిపో ప్రారంభమయిన నాటినుండి నేటి వరకు మూడునెల్లో సుమారు 20 లక్షం రూపాయలు ఆదాయ మొచ్చిందని ఆయన తెలిపారు.

కొత్తపూసలమూరులో ఇళ్ళ పట్టాల పంపిణీ

భీమవరం, ఫిబ్రవరి 5 : భీమవరం మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ బొమ్మిడి గోపాల కృష్ణ తెలుగు దేశం 5 వ వార్షికోత్సవ సందర్భంగా కొత్తపూసలమూరు గ్రామంలో 150 మందికి ఒక్కొక్కరికి 3 సెంట్లదొడ్డున ఇళ్ళ పట్టాలు పంపిణీ చేశారు. (ని)

రెడ్డిపాలెంలో అగ్నిప్రమాదం

బూర్గంపాహాడ్, ఫిబ్రవరి 5 : సమీప గ్రామమైన "నాగినేనిపోలురెడ్డిపాలెం"లో జరిగిన అగ్నిప్రమాదంలో మూడు ఇండ్లు భస్మీపటలమైనట్లు 2లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిగింది. ఇక్కడికి భద్రాచలం నుండిఅగ్నిమాపక శకటం రావాలి. సమీపంలో ఒక అగ్నిమాపక కేంద్రాన్ని నెలకొల్పాలని పటపురి కోర్కె. (నవా)

ప్రభుత్వ ఉత్సవాలకు మంత్రుల గైర్ హాజరు

కరీంనగర్, ఫిబ్రవరి 5 : జనవరి 26 వ తేది నుండి ప్రారంభమయిన రాష్ట్ర ప్రభుత్వ పంచవర్ష ఉత్సవాల ప్రారంభ వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించాలని ప్రతిపాదించినప్పటికి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రు లిద్దరూ హాజరు కాకపోవడం వల్ల వెలవెలా పోయాయి. ఈ వేడుకలు ఘనంగా నిర్వహించడము జరుగుతుందని పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటించిన ఒక మంత్రి జిల్లాకే రాకపోగా, జిల్లాలో ఉన్నమరో మంత్రి వేడుకలకు రాలేదు.

జిల్లాకుచెందిన కలెక్టరు శ్రీ టి.ఎన్. అప్పారావు శిక్షణ నిమిత్తము సెంపుపై వెళ్ళడం వలన ఇన్‌చార్జ్ కలెక్టరుగా ఉన్న శ్రీ వినోద్ కుమార్ అగర్వాల్ గత్యంతరము లేక జిల్లా రెవెన్యూ అధికారులతో కలసి పదినిమిషాల్లో ప్రారంభోత్సవం పూర్తయిందనిపించారు. పంచవర్షఉత్సవాలను జనవరి 21 నుంచి అయిదురోజులపాటు జిల్లాలోని 5 ప్రధాన కేంద్రాలలోనిర్వహించాలని మొదటప్రతిపాదించారు. అయితే ఖాన్‌అబ్దుల్ గఫార్‌ఖాన్ మృతివల్ల ఉత్సవాలనువాయిదాచేసి 22వ తేదీనుంచి నిర్వహించేందుకు నిశ్చయించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రగృహనిర్మాణ శాఖమంత్రి శ్రీ రాజేశం గౌడ్ ప్రభుత్వసలహాదారు ఉపమంత్రి శ్రీ దామోదర్ రెడ్డి హాజరవుతారని ప్రకటించి ఆహ్వాన పత్రాలుపంపారు. సాయంత్రం అరుగంటలకు ప్రారంభంకావలసినప్పటికి గంటదాటి పోయిన ఏమంత్రి రాలేదు. విచారించగా గృహనిర్మాణ శాఖమంత్రి శ్రీ జి.రాజేశంగౌడ్ అసలు జిల్లాకే రాలేదని, జిల్లాలోఉన్న ప్రభుత్వ సర్వీసులు మంత్రి శ్రీ ముద్దసాని దామోదర్‌రెడ్డి జిల్లాలోని వేరేప్రాంతానికి వెళ్ళారని సమావేశానికి వచ్చేపీలులేదని తెలియచేసినట్లు తెలిసింది.

జిల్లాలో జరిగే అనధికార కార్యక్రమాల్లో పోటాపోటీగా ఉధృతంగా పాల్గొనే ఈఇద్దరు మంత్రులు ప్రభుత్వ వేడుకల ప్రారంభానికి రాకపోవడం వల్ల ప్రజలు విస్మయం వ్యక్తంచేయగా అధికారులు అసంతృప్తికి లోనయ్యారు

పూసుగూడెంలో సి.పి.ఐ. మహాసభ

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 5 : ముత్కులపల్లి మండలం "పూసుగూడెం" గ్రామంలో రెండువందల మంది గారత కమ్యునిస్టుపార్టీ ప్రతినిధులసమీకరణతో మండల ద్వితీయ మహాసభ జరిగింది సమీక్షతోటాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల అమలును మహాసభచర్చించింది

ద్వితీయ మహాసభకు అధ్యక్షవర్గంగా శ్రీ మేదరమెట్ల రామయ్య, శ్రీ శ్రీరాముల నరసింహం, శ్రీ మద్దెల రామయ్య, ప్రధానవక్తగా ఖమ్మంజిల్లా వ్యవసాయ కార్మిక అధ్యక్షులు శ్రీ బి. భూపతిరావు పాల్గొన్నారు. కార్యదర్శి నివేదికను శ్రీ మద్దెల సత్యనారాయణ ప్రవేశపెట్టారు.

మండల కార్యవర్గం

కార్యదర్శి శ్రీ మద్దెల సత్యనారాయణ సహాయ కార్యదర్శులు శ్రీ సడియం వీరాస్వామి, శ్రీ పఠాన్ ఖాసిమ్‌లు కాగా, పదకొండు మంది కార్యవర్గ సభ్యులతో పాటు 27 మంది గల్గిన కౌన్సిల్‌వారిని ఎంపిక చేశారు. (నవా)

స్వామినాథంకు సన్మానం

కరీంనగర్, ఫిబ్రవరి 5: రాష్ట్ర ప్రభుత్వం సమ్మె కాలంలో ఉద్యోగం నుండి తొలగించి ఇటీవల తిరిగి ఉద్యోగములోచేర్చుకున్నతెలంగాణాఎన్.జి.ఓ.ల సంఘం అధ్యక్షుడు శ్రీ స్వామినాథం ను టి.ఎన్.జి.ఓ.ల సంఘం కరీంనగర్ జిల్లాశాఖ జనవరి 28 వ తేదీన ఘనంగా సత్కరించింది. సన్మానాన్ని అందుకున్న శ్రీ స్వామినాథం మాట్లాడుతూ చీటికి, మాటికి సమ్మెలు చేయాలన్నది మమ అభిమతం కాదని, ఇకనుంచి సమ్మెలు చేయడము విషయంలో తక్కువ ప్రాధాన్యత ఇచ్చి పామరస్య ధోరణితో సమస్యలు పరిష్కరించుకునే విధముగా ప్రయత్నిస్తామని అన్నాడు.

సమ్మెకాలం 53 రోజుల జీతం, సరెండర్‌లీవ్‌ల విషయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వాన్ని బలవంత పెట్టడము లేదని అన్నాడు. గ్రామాధికారులను తొలగించినపుడు రాష్ట్ర ప్రభుత్వం వారి స్థానములో రాష్ట్ర వ్యాప్తంగా నియమించిన రెండు వేల అయిదు వందల మంది విలేజ్ అసిస్టెంట్ల ఉద్యోగాలు తీసివేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశాడు. కనీసం వారిని రెవెన్యూ సర్వీసు నుండి ఇతర సర్వీసులకు పంపే ప్రతిపాదనకూడా లేదని, కాబట్టి వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని శ్రీ స్వామినాథం అన్నాడు.

తెలంగాణా ఎన్.జి.ఓ.ల సంఘం రాష్ట్ర మహాసభలను త్వరలో నిర్వహించాలని అనుకుంటున్నామని, ఈ సభలకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావును కూడా ఆహ్వానించాలని అనుకుంటున్నట్లు ఆయన తెలిపాడు. ఆ మహాసభల సందర్భంగా ముఖ్యమంత్రి 53 రోజుల సమ్మె కాలం జీతం గురించి, సరెండర్ లీవ్ గురించి తన నిర్ణయాన్ని ప్రకటించే అవకాశంకూడా ఉంటుందని ఆయన అన్నాడు. అప్పటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడే అవకాశముందని శ్రీ స్వామినాథం అన్నాడు.

ఈ సన్మాన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ డి.రాజేశంగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నాన్-గెజిటెడ్ ఉద్యోగులకు పనిచేసే పక్కాఇళ్ళు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే పక్కాఇళ్ళలోకూడా ఎన్. జి. ఓ.లకోసం లొమ్మిదిశాతం ఇళ్లు కేటాయిస్తున్నట్లు చెప్పాడు. ప్రతిజిల్లా కేంద్రములో పన్నెండువందల పక్కా ఇళ్ళను ఎన్.జి.ఓల కోసం నిర్మించాలని కూడా ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన తెలిపాడు. రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వానికి ఉద్యోగులకు మధ్య మంచి సంబంధాలుండాలని ఆయన అన్నాడు.

కరీంనగర్ జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ సుద్దాల దేవయ్య మాట్లాడుతూ ప్రభుత్వఉద్యోగులు ప్రభుత్వంలో అంతర్భాగమని వారు సుఖాంతంలో ఉన్నప్పుడే రాష్ట్రప్రగతి సాధ్యమని అన్నాడు. తెలంగాణా ఎన్.జి.ఓలసంఘం కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు శ్రీ రాజేశం మాట్లాడుతూ ఉద్యోగంనుంచి తీసివేసిన ఉద్యోగుల సంఘం నాయకుల్ని తిరిగి ఉద్యోగంలోనికి తీసుకోవడం ప్రపంచంలో ఎక్కడా జరుగలేదని అన్నాడు. తన ఉద్యోగంపోయినా తన విషయం ఎప్పుడు ప్రభుత్వానికి అప్పీల్ చేసుకోలేదని. కేవలం ఎన్.జి.ఓ.ల కోసం స్వామినాథం పోరాడారని ఆయన అన్నాడు. శ్రీ స్వామినాథం నాయకత్వాన ఎన్.జి.ఓ అన్ని సమస్యలు పరిష్కారం కాగలవని ఆయన ఆశాభావం వ్యక్తం చేశాడు.

సమావేశంలో టి.ఎన్.జి.ఓ.లసంఘం కేంద్ర కమిటి ఉపాధ్యక్షుడు శ్రీ గులాం అలీ, జిల్లాశాఖ కార్యదర్శి శ్రీ కె. జనార్దన్ రెడ్డి మరియు శ్రీ మంచె సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. ఈ సమావేశానికి రావలసిన మరో మంత్రి శ్రీ ముద్దసాని దామోదర్‌రెడ్డి హాజరు కాలేదు. మొదటగా శ్రీ స్వామినాథంను కమాన్ నుండి ఊరేగింపుగా తీసుకు వచ్చారు. ఈ ఊరేగింపులో అనేకమంది ఎన్.జి.ఓ.లు పాల్గొని,పురవీధులలో అనేక చోట్ల బాణాసంచా పేల్చి, స్వామినాథం జిందాబాద్ అంటూ నినాదాలిచ్చారు

బలమైన రైతు ఉద్యమం అవసరం

ఖమ్మం,ఫిబ్రవరి 4 : కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను ప్రతిఘటించేందుకు బలమైన రైతు ఉద్యమం అవసరమని, అఖిలభారత రైతు సంఘ కార్యదర్శి శ్రీ వై.వి. కృష్ణారావు అన్నారు. స్థానిక మార్క్స్ భవనంలో జరిగిన ఖమ్మంజిల్లారైతుసదస్సును ఆయన ప్రారంభించారు. సదస్సుకు సంఘాధ్యక్షుడు శ్రీ అళ్ళగడ్డ ప్రసాదరావు అధ్యక్షత వహించారు. వామపక్షం పిలుపుమేరకు ప్రధాని రాజీవ్‌గాంధి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మార్చి15న జరగనున్న భారత్ బంద్ కార్యక్రమంలో రైతాంగమంతా పాల్గొని జయప్రదం చేయాలని శ్రీకృష్ణారావు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రకమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గసభ్యుడు శ్రీపువ్వాడ నాగేశ్వరరావు రైతాంగఉద్యమ నిర్మాణానికి కమ్యూనిస్టుపార్టీ అన్నివిధాలా సహకారం అందిస్తుందన్నాడు. అనంతరం కొన్ని తీర్మానాలు ఆమోదించారు. (నవా)

తాడేపల్లిగూడెంలో తె. దే. వారి అరెస్ట్

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 5 : పట్టణంలో డిశంబరు29న తెలుగుదేశం, కాంగ్రెసు (ఐ) వర్గాల మధ్య చెలరేగిన హింసాత్మక సంఘటనలను పరిష్కరించుకొని కాంగ్రెసు పార్టీకి చెందిన శ్రీ బొలా రెట్టి శ్రీను లారీ ఆఫీసుపై దాడి చేసారనే అభియోగంపై తెలుగుదేశం పార్టీకి చెందిన ఎనిమిది మందిని పోలీసులు అరెస్టుచేసి కోర్టుకు హాజరు పర్చగా, పట్టణాన్ను మేజిస్ట్రేటు శ్రీఆర్. ఎల్. శంకర్ బెయిల్ మంజూరు చేసారు. పట్టణంలో 144వ సెక్షన్ కొనసాగుతోంది. (నవా)

వేటకు వెళ్ళిన పోలీసుమృతి

కరీంనగర్, ఫిబ్రవరి 5: కరీంనగర్ జిల్లా చొప్పరంధి మండలంలోని చెదురుగట్టగ్రామంలో వేటకి వెళ్ళిన నలుగురు పోలీసులలో ఒకరు మృతిచెందగా ఇంకొకరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. స్పెషల్ టెటాలియన్‌కు చెందిన డి. కనకయ్య రాధాకృష్ణ మరోఇద్దరు కలిసి పక్షులను వేటాడేందుకు చెదురుగట్ట గ్రామ చెరువువద్దకు వెళ్ళారు.

అచెరువువద్ద వేటాడిన దారు గాయాలతో నీటిలోపడగా దాన్ని వెదికేందుకు కనకయ్య, రాధాకృష్ణ తుపాకులతోనే నీటిలోకి వెళ్ళగా మిగిలిన ఇద్దరుచుట్టూ తిరిగి అవతలి గట్టుచేరారు. నీటిలోకి వెళ్ళినవారు రాత్రి అయినా చెరువు ను

విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్
విశాఖపట్నం

ఓర్ హ్యాండ్లింగ్ కాంప్లెక్స్
టెండరు ప్రకటన

No. CME/OHC/E/T/243/6/87-88.

న్యూ లోకేషన్ వద్ద పెంచిన డామల్ పొడవున 9 ఎమ్ అండ్ 9 ఆర్ టవర్లు ఏర్పాటుకు నిర్దిష్ట ఫారములో సీలు వేసిన టెండర్లను అనువంగల కంట్రాక్టర్ల నుండి కోరబడుచున్నవి.

1. అంచనా విలువ : రు. 86937-00
2. ధరావతు డిపాజిట్ : రు. 2173-00
3. టెండరు తెరచు తేది, సమయం : 25-2-88 పా. 3-30 గం.
4. టెండరు పేపర్లను-అర్హతనిచ్చు చేరవలసిన ఆఖరు తేది : 12-2-1988
5. టెండరు పేపర్లు జారీకి ఆఖరు తేది : 18-2-1988
6. టెండరు పేపర్లు వెల : రు. 50-00.
7. పోస్టు ద్వారా టెండరు పేపర్లవెల : రు. 60-00
8. చెల్లింపు పద్ధతి: Remittance to F A & CAO, VPT (Allocation : 385) : నగదు లేదా డి. డి. ద్వారా మాత్రమే (చెక్కులు/పోస్టల్ ఆర్డర్లు అంగీకరించబడవు).

ఒరిజినల్ క్యాష్ రసీదు టెండరు ఫారం సరాసరి కోసం దాఖలు చేసుకోవాలి.

టెండర్లు యిటివరిఫికేషన్ కంటాక్టు క్లియరెన్సు సర్టిఫికేట్, సాల్వెన్సీ సర్టిఫికేట్, పూర్వానుభవం తెలియచేసే సర్టిఫికేట్ తగు అధికారుల నుండి పొంది దాఖలు చేయాలి.

ధరావతు కోసం క్యాష్ రసీదు/డి.డి.ని వేరే ఒక కవరులో వుంచి, దానిని టెండరు పేపర్లలో తప్పనిసరిగా జతపర్చి సీల్డు కవరులో అంద చేయాలి.

చీఫ్ ఇంజనీర్‌వారి నిర్ణయం ప్రకారం టెండరు పేపర్లు జారీ చేయబడును.

(సం.) కె. ఆర్. ఎ. నరసయ్య,
చీఫ్ మెకానికల్ ఇంజనీర్.

పురపాలక సంఘ కార్యాలయము, రాజమండ్రి

ఆర్. సి. నెం. ఇ1-17319/87, తేది 30-1-1988

టెండరు నోటీసు

ఈ దిగువ సుదహరించిన పనులను నిర్వహించుటకు సీలు చేసిన టెండర్లు రాజమండ్రి పురపాలక సంఘ కమీషనరుగారిచే లేక వారిచే అధికారము పొందిన వారిచే ఈ దిగువ సుదహరించిన రీతికి టెండర్లు స్వీకరించబడును.

టెండర్లు ది: 20-2-1988 తేదీ సాయంత్రము గం. 2-00 లకు స్వీకరించి అదే రోజు సాయంత్రము గం. 2-30 లకు హాజరు కాబడిన టెండరుదార్లు లేక వారి ఏజెంట్లు సమక్షమున తెరవబడును.

టెండరు షెడ్యూల్సు కొరకు దరఖాస్తు మరియు ఖరీదు చెల్లించవలసిన చివరి తేదీ :- 15-2-1988
టెండరు షెడ్యూల్సు యిచ్చు సమయము :- 18-2-1988
ధరావత్తు చెల్లించుటకు ఆఖరు తేదీ :- 18-2-1988

టెండరు షరతులు :

1. నిర్ణీత కాలములో రాని టెండర్లు నిరాకరించబడును.
2. ధరావత్తు చెల్లించని టెండర్లు పరిశీలించబడవు.
3. ఏ విధమయిన నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు, కాల పరిమితి దాటిన డ్రాఫ్టులు మరియు చెక్కులు అంగీకరించబడవు.
4. రేట్లు అంకెలలోను, అక్షరములలోను విడి విడిగా వేయవలెను.
5. షెడ్యూల్సులోని ప్రతి అయిటమునకు రేట్లు వుదహరించవలెను.
6. ఏ కారణము చెప్పకుండగనే ఏ ఒక్క టెండరునైనను గాని లేదా అన్ని టెండర్లను గాని తిరస్కరించుటకు మునిసిపల్ కౌన్సిలుకు హక్కు కలదు.
7. ఎట్టిమేట్ రేట్ల కంటే తక్కువకు వచ్చి అమోదించిన టెండరుదారుచే అదనపు ధరావత్తు కట్టించబడును. నిర్ణీత కాలములో అట్టి ధరావత్తు కట్టిన దెబ్బ సదరు టెండర్లు రద్దుపరచి వారి ధరావత్తును మునిసిపల్ నిధులకు జమచేసి తిరిగి టెండర్లు పిలుచుటలో కలుగు నష్టమునకు కూడా వారు దాయ్యంగుడుడు.
8. టెండరు రేట్లు పైనలు స్థానములో రెండు డిజిట్లు వరకు మాత్రమే పరిగణనలోనికి తీసుకొనబడును.

వ. నెం.	పని పేరు	అంచనా విలువ	ధరావత్తు	టెండరు పెడ్యూల్సు వెల	కాల పరిమితి ఖరీదు
1	2	3	4	5	6
1.	ఇ. బి. స్కీము క్రింద కందాలపేటలోని అన్ని మేనరీ త్రవ్వుటలు రిపేర్లు చేయుటకు.	రు. 13,600/-	రు. 340/-	రు. 11.60	30 రోజులు
2.	ఇ. బి. స్కీము క్రింద కందాలపేటలోని తాడ రోడ్లకు టి. టి. ప్యాచ్ వర్కు చేయుట.	17,900/-	448/-	15.60	30 రోజులు
3.	ఇ. బి. స్కీము క్రింద కందాలపేటలోని అన్ని కల్వర్టులకు ఆప్రోచ్‌లు వేసి రిపేర్లు చేయుట.	55,000/-	1375/-	47.60	40 రోజులు
4.	ఇ. బి. స్కీము క్రింద యమ్. యమ్. రోడ్డును రిపేరు చేయుటకు/ చున్నిలాల్ తాజా అప్పర్ ప్రయిమరీ స్కూలునకు వచ్చిన పైపు గల రోడ్డు.	16,800/-	420/-	13.40	30 రోజులు
5.	ఇ. బి. స్కీము క్రింద అల్‌కట్ రోడ నందు ఆర్. సి. యమ్. స్కూలు వద్ద మెటల్ రోడ్డు వేయుట.	50,000/-	1250/-	41.60	40 రోజులు
6.	ఇ. బి. స్కీము క్రింద 1ఎ వార్డు అల్‌కట్‌రోడ స్వరాజ్యనగర్‌లోని రోడ్డును అభివృద్ధి చేయుట.	50,000/-	1250/-	41.60	40

[సం.] యమ్. ప్రసాదరావు,
కమీషనరు.

శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం,
ఉప్పులూరు, కంకిపాడు మండలం.

టెండరు ప్రకటన

ఈ దిగున తెలుపబడిన పని చేయుటకు అర్హత కలిగిన కంట్రాక్టర్ల నుండి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వ. నెం.	పని వివరము	అంచనా మొత్తం రూ.	ధరావత్తు రూ.	పనిచేయు కాలము
1.	ప్రహరీ గోడ నిర్మాణము మరియు గేటు నిర్మాణము.	రూ. 8700/-	300/-	30 దినములు

టెండరు ఫారము విక్రయించుటకు ఆఖరు తేది: 21-2-88
టెండరు ఫారములు స్వీకరించు తేది: 22-2-88 (సా॥ 4 గం॥)
టెండర్లు తెరచు సమయము, తేది: 23-2-88 (సా॥ 5 గం॥లు)

మిగతా వివరములు పై దేవస్థానం కార్యనిర్వహణాధికారి కార్యాలయములో ఆఫీసు పనిచేయు సమయములో తెలిసికొనవచ్చును.

[సం.] బి. ప్రభాకరరావు,
కార్యనిర్వహణాధికారి,
ఉప్పులూరు, తేది 4-2-88.

GOVERNMENT OF ANDHRA PRADESH

భూసేకరణ ప్రకటన

కా. న. నెం.వి/498/87, తేది 7-1-1988

1923 సంవత్సరపు 38వ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము22/1976చేసవరింపబడిన 1894సంవత్సరపు 1వ చట్టములో సెక్షన్ 4(1) క్రింద జారీ చేయబడిన ముసాయిదా ప్రకటన.

చిత్తూరుజిల్లా,వెంకటగిరికోటతెహిసిల్దారు మండలం,గోనుమాకులపల్లెగ్రామంలో వున్న క్రింద షెడ్యూలు దాఖలా భూమిని తెట్టుపండపల్లిగ్రామ బలహీన వర్గముల వారికి ఇండ్ల స్థలములంకై కేటాయించుటకు ప్రజోపయోగము నిమిత్తములఅవసరమైఉన్నదనిచిత్తూరుజిల్లా కలెక్టరుగారు భావించుచున్నందున 1923 సం॥పు 38వ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76లచే సవరణ చేయబడిన 1894 సంవత్సరపు 1వ చట్టములో 4(1)వ సెక్షన్ యొక్క నిబంధనలను అనుసరించి దీనికి సంబంధించిన యావన్మందికి నోటీసు జారీ చేయడమైనది. చిత్తూరుజిల్లా కలెక్టరుగారు ఇందుమూలముగా వెంకటగిరికోటమండలరెవిన్యూఅధికారివారిని వారి సిబ్బందిని పనివారిని చట్టములోని సెక్షన్ 4(2) నిబంధన క్రింద సంక్రమించిన అధికారములను నిర్వర్తించుటకై అధికార మిచ్చుచున్నారు.

షెడ్యూలు

జిల్లా: చిత్తూరు మండలము: వెంకటగిరికోట గ్రామము :గోనుమాకులపల్లె

సర్వే నెం.	భూమియొక్క వివరణ	సాగుదారుడు లేక భూమి యొక్క యజమాని పేరు	తీసుకొనుచున్న విస్తీర్ణం సుమారు ఎ. నెం.
63	(భాగము) సర్కారుపుంజ	జి. శేషగిరిరావు	0-79

(సం) సి. విశ్వనాథ్,
జిల్లా కలెక్టర్, చిత్తూరు.

శె. న.: Ro No: 11-31/CTR/Advt-I/C1/87 dt, 30-1-1988
Ref: Lr No. N/491/86 dt. 16.1.88 of the Collector (SW), Chittoor.

GOVERNMENT OF ANDHRA PRADESH

భూసేకరణ ప్రకటన

కా.న.నెం. యన్/714/86 తేది 11-1-1988

భూసేకరణ చట్టము 6 క్రింద చిత్తూరు జిల్లా కలెక్టరు ఈవిధముగా తెలియజేయుచున్నారు.

దిగువ కనపరచిన యు 1 నెం 89 (కొద్ది తేడాలో) గల భూములు మొలకలచెరువుమండలం, ఎద్దులవారిపల్లెనురియు బంగారుకొండపల్లెహెడ్/ఒ వేపూరికోటగ్రామములోని బలహీన వర్గాలవారికి ఇండ్ల స్థలముల పట్టాలు మంజూరుచేయుటకు తగియున్నవి. మరియు అదేచట్టము సెక్షన్ 3, 7ం క్రింద మండలరెవిన్యూఅధికారి, మొలకలచెరువువారినినియామకం చేయడం జరిగింది. వారు సదరు చట్టముక్రింద కలెక్టరు ప్రనిధులను నిర్వహిస్తూ అధికారము చేపట్టవలసినదిగా చిత్తూరుజిల్లా కలెక్టరు వుత్తర్వులు యిచ్చినారు. మరియు చట్టములోని సెక్షన్ 9 (1) ప్రకారము శం నోటీసు ప్రకటించబడిన 15 రోజుల తర్వాత సదరు భూమిని స్వాధీనపరచుకో వచ్చునని చిత్తూరుజిల్లాకలెక్టరుఆదేశిస్తున్నారు. సదరుభూమికిసంబంధించిన ప్లాను మండలరెవిన్యూఅధికారిమొలకలచెరువువారికార్యాలయములోయున్నది. ఆఫీసువేళలో ఎవరైనా తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : చిత్తూరు మండలము : మొలకలచెరువు గ్రామము : వేపూరికోట

భూమి వివరణ పల్లపుభూమి లేక మెట్టభూమి ఇనాం లేక పోరంబోకు సర్వే నెంబరు లేక సైహిస్ నెం.	పట్టా నెంబరు పట్టాదారునిపేరు/ భుక్తదారునిపేరు	సేకరించవలసిన విస్తీర్ణము ఎ. నెం.
(1)	(2)	(3)
సర్కారు పుంజ సర్వే నెంబరు 48/1	బి. ఎర్రమరెడ్డి	0-78
	బి. రెడ్డెన్న	0-31
	ఇ. ఎర్రన్న	0 17
	పి. వెంకట్రమణన్న	0-20
	పి.పుత్తన్నమరియు నాగులన్న	0 13
	పి. చిన్నపుత్తన్న	0-30
	మొత్తం :	1 89

(సం) సి. విశ్వనాథ్,
కలెక్టరు (సాం.సం.శాఖ), చిత్తూరు.

శె. న. Ro No : 11-31/CTR/Advt.I/C1/87/dt.30-1-1988.
Ref: Lr. No. N/491/86, dt. 16-1-88 of the Collector, (SW), Chittoor.

జనమోర్చాకు వలస

మద్రాసు, ఫిబ్రవరి 5 : తమిళనాడులోని నలుగురు కాంగ్రెస్(ఐ) నాయకులు తాము శ్రీ వి.పి.సింగ్ నాయకత్వంలోని జనమోర్చాలో చేరినట్లు శుక్రవారంనాడు ప్రకటించారు.

మాజీమంత్రి శ్రీ జి. శుందరహన్, టి.ఎన్.సి.సి.(ఐ) మాజీ అధ్యక్షుడు శ్రీ ఎం.అర్మగస్వామి,తమిళనాడు యువజన కాంగ్రెస్(ఐ) మాజీ అధ్యక్షుడు శ్రీ కె. జగదీశ్వరపాండ్యన్, డి.సి.సి. మాజీ అధ్యక్షుడు శ్రీ ఎ.ముత్తయ్య ఈ ప్రకటన చేశారు.

తాము కాంగ్రెస్(ఐ) పార్టీని వదిలి పెట్టడం గాని,పార్టీనుంచి బహిష్కరింపబడడంగానీజరగలేదని ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ వారు అన్నారు. జనమోర్చా అనేదిఅవినీతికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమమని, దిగజారుడు మంచి దేశాన్ని రక్షించడానికి తాము అందులో చేరామని వారు వివరించారు.

ఉన్నతస్థానంలో అవినీతి అంశాలపై ప్రజలకు తెలియచెప్పడంలో నాయకత్వం విఫలమయినందున ప్రజలలో కాంగ్రెస్(ఐ) పార్టీ ప్రతిష్ఠ నుడిచిపెట్టుకుపోయిందని వారన్నారు.

బోఫోర్స్, ఫెయిర్ ఫాక్స్‌లపై ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ప్రకటనలు పార్టీకార్యకర్తలు, ప్రజలలో అనేక సందేహాలను లేవనెత్తాయనివారు పేర్కొన్నారు. రాష్ట్ర లేదా జాతీయస్థాయిలో కాంగ్రెస్(ఐ) పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని వారు ఆరోపించారు.

శ్రీమతి ఇందిరాగాంధీ మృతికి సంతాపం తెలుపడానికి సి.పి.సి.సి 18నెలలు పట్టిందని వారు విమర్శించారు.

GOVERNMENT OF ANDHRA PRADESH

భూసేకరణ ప్రకటన

కా.న. నెం. వి/806/87 తేది. 7-1-1988

1923 సంవత్సరపు 38వ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణచట్టము 22/1976చేసవరింపబడిన 1894 సంవత్సరపు 1వ చట్టములో సెక్షన్ 4(1) క్రింద జారీ చేయబడిన ముసాయిదా ప్రకటన.

చిత్తూరుజిల్లా,ఎర్రవారిపాళెం రెవిన్యూ మండలం. నెరబైలు గ్రామంలో వున్న క్రింద షెడ్యూలు దాఖలా భూమిని తురకపల్లె గ్రామ బలహీనవర్గములవారికి ఇండ్లస్థలములకై కేటాయించుటకు ప్రజోపయోగము నిమిత్తముఅవసరమైఉన్నదని చిత్తూరుజిల్లాకలెక్టరుగారుభావించుచున్నందున 1923సం॥పు38వచట్టముమరియుఆంధ్రప్రదేశ్భూసేకరణచట్టము22/76 లచే సవరణ చేయబడిన 1894 సంవత్సరపు 1వ చట్టములో 4 (1)వ సెక్షన్ యొక్క నిబంధనలను అనుసరించి దీనికి సంబంధించిన యావన్మందికి నోటీసు జారీ చేయడమైనది. చిత్తూరుజిల్లా కలెక్టరుగారు ఇందుమూలముగాఎర్రవారిపాళెంమండలరెవిన్యూఅధికారివారిని,వారిసిబ్బందిని పనివారిని చట్టములోని సెక్షన్ 4(2) నిబంధన క్రింద సంక్రమించిన అధికారములను నిర్వర్తించుటకై అధికార మిచ్చుచున్నారు.

షెడ్యూలు

జిల్లా : చిత్తూరు మండలం : ఎర్రవారిపాళెం గ్రామం : నెరబైలు

సర్వే నెం.	భూమియొక్క వివరణ	సాగుదారుడు లేక భూమియొక్క యజమాని పేరు	తీసుకొనుచున్న విస్తీర్ణం సుమారు ఎ. నెం.
1059/1(భాగము)	సర్కారుపుంజ	కాకిమాని వెంకట్రామయ్య	0-60
1059/2(భాగము)	"	"	0-14
1059/3(భాగము)	"	"	0-66
		మొత్తం :	1-40

(సం.) సి. విశ్వనాథ్,
జిల్లా కలెక్టరు, చిత్తూరు.

శె.న.: Ro No: 11-31/CTR/Advt-I/C1/87, dt.30-1-1988.
